ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 668

ఉదయం

Telephone: 4348

12459

చందా రేట్లు

	సాధారణ చందాదారులకు	పోస్టుచందాదారులకు
	రు. కనీ	రు. కనీ
ఒక మాసానికి	3 75	4 25
మూడు మాసాలకు	11-25	12 75
ఆరు మాసాలకు	22-50	25 50
వత్సరానికి	45 00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

"నవాబ్ సామ్రాజ్య దేగల పాలు"

కరాచీ, నవంబర్ 23— ఇప్పుడు పెద్ద హోటళ్లలో ఒక షేక్‌కు ఒక వర్తకుడు విందు ఇచ్చాడు. ఆ షేక్ దేగలను పెంచుతున్నాడు. అందువల్ల ఆ దేగలను కూడా విందుకు ఆహ్వానించారు. మరి దేగలకు ప్రియమైన ఆహారం పావురాలేకదా! పేరిజాతి పావురాలను తీసుకువచ్చి కూరి వండి ఆ దేగలకు రకరకాలుగా పెట్టారు. ఆ దేగలకు ప్రతిరోజు 50 పావురాలు కావాలట.

సంపుటి 8 సంచిక 143 | విజయవాడ, నవంబర్ 24, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

గత్యంతరం లేకపోతేనే పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన

మధ్యంతరపు ఎన్నికలు జరపాలన్న సూచనకు కేంద్రం వైముఖ్యం

బహిరంగ మార్కెట్లకు చక్కెర పడుదల

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 23— తక్కెరపై నియంత్రణ తొలగిస్తూ ప్రభుత్వం తీసుకొన్న కొత్త నిర్ణయానికి అనుగుణంగా బహిరంగ మార్కెట్లకు చక్కెర విడుదల చేసేటట్లు కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

బహిరంగ మార్కెట్లలో అమ్మకానికి 60 వేల టన్నుల తక్కెరను విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్ణయించిన ధరలకు విక్రయించే విధి ప్రకారం రాష్ట్ర ఎగుమతులకు అవసరమైన టన్నుల సందర్భాలను కూడా కేంద్రం నేడు విడుదల చేసింది.

పై చెప్పిన కొందిన తర్వాతనే బహిరంగ మార్కెట్లలో తక్కెర అమ్మకాన్ని కొద్ది రోజులలో ప్రారంభించగలరని అనుకుంటున్నారు.

పంజాబ్‌లో సర్దార్ సింగ్ మంత్రివర్గం స్థానంలో సిపిఎం, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సాధ్యపడదని గవర్నర్ అభిప్రాయపడితే తప్ప, మధ్యంతరం ఎన్నికలు జరిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం సలహా ఇవ్వకపోవచ్చునని తెలుస్తున్నది.

పంజాబ్‌లో మధ్యంతరపు ఎన్నికలను నిర్వహించవలసిన పరిస్థితి ముందుగా అక్కడి శాసనసభను రద్దుచేసి రాజ్యాంగంలోని 356 వ సూత్రం కింద ఒకవేళ ఆరు మాసాలపాటు రాష్ట్రపతి పాలనను విధించవలసి వుంటుంది. గుర్నాంసింగ్ మంత్రివర్గం పతనం వార్త అందగానే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఇక్కడ హోంమంత్రి శ్రీ చవాన్, రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌లతో పంజాబ్ పరిణామాల గురించి సంప్రతింపులు జరిపారు.

మధ్య ప్రదేశ్‌లో ఇటీవల ఇదే విధంగా రాజకీయసంక్షోభం తలెత్తినప్పుడు కేంద్ర ప్రభుత్వం న్యాయమంత్రిత్వశాఖ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. అసెంబ్లీలో బలాధిక్యతను కోల్పోయినప్పుడు మధ్యంతరపు ఎన్నికలు జరపవలసిందిగా ముఖ్యమంత్రి చేయగల సూచన సమర్థనీయం కాకపోవచ్చని ఆ శాఖ అభిప్రాయపడింది.

రాజ్యాంగం కలవడమైనదని అనుకొన్నప్పుడు సూత్రమే గవర్నర్ అట్టి నిర్ణయం చేయవలసి వుంటుంది. అంతకుముందు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి గల అవకాశాలు గురించి గవర్నర్ పరిశీలించవలసి వుంటుంది.

బిహార్‌లో అవిశ్వాసాన్ని పొందిన ప్రధాని ఎన్నికలు జరపాలని సూచనను చేయడం సంప్రదాయంగా పాటిస్తున్నప్పటికీ, అది ఇండియాలోని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వర్తించదని న్యాయశాఖ అభిప్రాయం.

తనకు మెజారిటీ వుంది, మధ్యంతరపు ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి సూచించినప్పటికీ, దానికి గవర్నర్ కట్టుబడి వుండవలసిన అవసరం లేదనికూడా అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి.

పంజాబ్‌లో మధ్యంతరపు ఎన్నికలు తప్ప, మార్గాంతరంలేని పక్షంలో ఆపద్ధర్మ ప్రభుత్వం ప్రశ్న వుండబోదని, రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనను విధించక తప్పదని వారు భావిస్తున్నారు.

పంజాబ్ పార్టీల పరిస్థితి

చండీఘర్, నవంబర్ 23— పంజా

(మిగతా 3 వ పేజీలో)



ప్రధాని ఇందిరాగాంధీ 50వ జన్మదినోత్సవం సందర్భంలో ఆమెను అభినందించడానికి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, హోం మంత్రి శ్రీ చవాన్

శ్రీ బ్రహ్మానందరెడ్డి

లండన్‌నుంచి ఢిల్లీకి ఆగమనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23 — రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు సాయంత్రం శనివారం నాడు హైదరాబాద్ తిరిగివస్తారు.

శ్రీమతి రాజమ్మ, బ్రహ్మానంద రెడ్డికి లండన్‌లో చికిత్స పూర్తి అయిన పిమ్మట, ముఖ్యమంత్రి దంపతులు నేటి ఉదయం లండన్ నుంచి ఢిల్లీ తిరిగి వస్తారు.

శ్రీమతి బ్రహ్మానందరెడ్డికి శస్త్ర చికిత్స అవసరం లేదనీ, ఎట్టి ప్రమాదం లేదనీ లండన్‌లో వైద్యులు తెలియజేశారు.

మైసూరులో కడదిన కొంది వారాలుగా వర్షాలు లేకపోవడంవల్ల ఆహార పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ వీరలింగప్ప తెలియజేశారు.

ఆంధ్రయూనివర్సిటీ

బి. ఏ. బికాం. పరీక్ష ఫలితాలు

శేష పేజీలో

కలకత్తాలో కర్ఫ్యూ

దౌర్జన్యకారులను చెదరగొట్టడానికి నగరంలో నాలుగుచోట్ల కాల్పులు

కలకత్తా, నవంబర్ 23—

ఉత్తర కలకత్తాలో నాలుగు పోలీసు స్టేషన్‌ల ప్రాంతంలో నేటి సాయంత్రం ఆరు గంటలనుంచి రేపు ఉదయం అయిదు గంటల వరకు కర్ఫ్యూ విధించారు.

24 పరగణాల జిల్లాలోని బారక్‌పూర్, బెహాలాబారా ప్రాంతాలలో నేటిసాయంత్రం 6.30 గంటలనుంచి రేపు ఉదయం అయిదు గంటల వరకు కర్ఫ్యూ విధించారు.

ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటన

నేటి సాయంత్రం ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యు. ముఖర్జీ పత్రికల వారితో మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రశాంతంగా వున్నదని అన్నారు.

535 మంది అరెస్టు

రాష్ట్రంలో ప్రస్తుత అందోళన సందర్భంలో ఇప్పటివరకు 535 మందిని అరెస్టు చేసినట్లు అయన తెలియజేశారు.

కలకత్తా నుంచి దాని శివార్లలో ఫ్యాక్టరీలకు కార్మికులు సూటికి 50 నుంచి 60 వంతుల మంది హాజరౌతున్నారని పోలీసు వర్గాలవారు చెప్పారు.

కలకత్తా సెక్రటేరియట్‌లో ఉద్యోగులు సూటికి ఒక వంతు మంది కూడా హాజరు కాలేదు.

అసన్‌సోల్ పారిశ్రామిక ప్రాంతంలో ఫ్యాక్టరీలు మామూలుగా పనిచేస్తున్నట్లు పోలీసు వర్గాలవారు చెప్పారు.

కలకత్తా, దాని శివార్లలో నాలుగు సంవత్సరాలలో పోలీసులు నేడు 22 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో నష్టాలను గురించి వెంటనే తెలియరాలేదు.

24 పరగణాల జిల్లాలో గంగూలీ, బగినీ, గోవిందపూర్‌లలో నేటి ఉదయం కాల్పులు జరిగినవి.

బారక్‌పూర్‌లోని అమ్మునిషన్ ఫ్యాక్టరీలో, హరీపద రోడ్డులో విద్యార్థుల హాస్టల్‌ముందు దౌర్జన్య మూకలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

(తొలి వార్తలు 4 వ పేజీలో)



1967 నవంబర్ 24 శుక్రవారం
శ్రీ పరంగనామ సంవత్సర
కార్తీక బహుళ సప్తమి
సప్తమి: మ॥ 1.57 ఆశ్లేష: మ॥ 11.00
వర్జ్యం: రా॥ 10.40 నుంచి 12.13 వరకు

1967 నవంబర్ 25 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
కార్తీక బహుళ అష్టమి
అష్టమి మ॥ 12.36 దు॥ మ॥ 10.20
వర్జ్యం: రా॥ 6.00 నుంచి 7.32 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పంజాబులో మార్పు

మహాడురోజుల వ్యవధిలో మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మారాయి. మరెన్ని రాష్ట్రప్రభుత్వాలు "క్యూ"లో వున్నాయో తెలియదు.

హరియానా, పశ్చిమ బెంగాల్ పరిణామాలు కొంతకాలంగా అనుకుంటున్నవే. కాని, బుధవారంనాడు పంజాబులో జరిగిన మార్పు ఆకస్మికమైనది.

ఫ్రంట్ ప్రభుత్వంలో విద్యామంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ నాయకత్వాన పదహారుగురు శాసనసభ్యులు విడిపోయి విడిగా జనతా పార్టీని స్థాపించుకున్నారు దీనితో యునైటెడ్ ఫ్రంట్ మైనారిటి పార్టీ కావడం, ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ తన మంత్రివర్గం రాజీనామాను గవర్నరుకు సమర్పించడం జరిగింది.

హరియానాలో రావు వీరేంద్రసింగ్, బెంగాల్‌లో శ్రీ అజయ్‌ముఖర్జీల పరిణామాలకు, శ్రీ గుర్నాంసింగ్ తనంతట తాను రాజీనామా ఇవ్వడం అభినందించదగు విషయం. ఆయన తన ప్రకటనలో తెలిపినట్టు తలచుకుంటే రావు వీరేంద్రసింగ్ వలెనే, మంత్రి పదవుల ఎర చూపుతూ, తనమంత్రివర్గం ఆయుర్దాయాన్ని పొడిగించుకుని వుండేవారే. కాంగ్రెసుపార్టీ నుంచి కొందరు శాసనసభ్యులు ఫ్రంట్‌లో చేరగలమని తెలిపినట్టు కూడా ఆయన వెలడించారు.

దీనిలో అసంభవమైన దేమీలేదు. పంజాబు శాసన సభ్యులు హరియానా వారికి తీసిపోయిన వారు కారు కాని, హరియానాలో జరిగినట్టే జరుగబోవునని భీతివల్లనో ఏమో ఆయన వెంటనే రాజీనామా సమర్పించారు. ఇప్పుడైనా తాను ప్రతిక్షంలో కూర్చుని కాంగ్రెసు నుంచి శాసన సభ్యులను ఆకర్షించడానికి, కొత్త ప్రభుత్వాన్ని పడగొటడానికి ప్రయత్నించవచ్చునని ఆయన చేసిన సూచన కూడా గమనించదగింది.

అయినప్పటికి శ్రీ గుర్నాంసింగ్ మంత్రివరం స్థానంలో ఏర్పడనున్న కొత్త మంత్రివరం మాత్రం ఎన్నాళ్ళు నిలుస్తుందో? కొత్తగా ఏర్పడిన జనతాపార్టీ తన సభ్యులు ఫ్రంట్ నుంచి ఎందుకు చీలిపోవలసి వచ్చిందో వివరిస్తూ ప్రకటన చేసింది. దానిలో ఆ పార్టీ ఉటంకించిన ఉదాత్త కారణాలను మనం విశ్వసించ నవసరంలేదు. అవి పార్టీని మార్చే ప్రతి శాసనసభ్యుడు చెప్పే రణాలే. కొత్త మంత్రివరాన్ని ఏర్పరచడానికి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ దూపుతున్న ఉబలాటాన్ని బట్టే ఆయన బండారాన్ని గ్రహించవచ్చు.

శాసనసభను రద్దుచేసి, మధ్యంతరం ఎన్నికలు జరిపించవలసిందిగా శ్రీ గుర్నాంసింగ్ గవర్నరుకు సలహా ఇచ్చారు. కాని, గవర్నరు దాన్ని తోసిపుచ్చారు. శ్రీ గిల్ నాయకత్వాన కొత్త మంత్రివర్గం ఏర్పడితే దాన్ని సమర్థించడానికి కాంగ్రెసు పార్టీ సిద్ధంగా వున్నది. కనుక, కొత్త పార్టికి, కాంగ్రెసుకు అవకాశమివ్వడం భావ్యమని గవర్నరు భావించినట్టున్నారు. కాని, నీతి, నియమాలకు తిలోదకాలిచ్చిన శాసన సభ్యులు ఏ క్షణంలో ఏ పార్టికి మారేది తెలియదు. ఫ్రంట్ నుంచి విడిపోయిన ఒక శాసన సభ్యుడు అప్పుడే తిరిగి ఫ్రంట్‌లో చేరాడట. అందువల్ల శ్రీ గుర్నాంసింగ్ సలహాను పాటించడమే మంచిదనిపించే పరిస్థితులు పంజాబులో ఏర్పడినా ఆశ్చర్యం లేదు.

ఆంధ్ర నాటకరంగం

మన రాష్ట్ర నాటకరంగం దుస్థితి ఈనాటిది కాదు. రెండు మూడు దశాబ్దాలకు పైగా దాని స్థితి దయనీయంగానే వుంది. దాని ఉద్ధరణ గురించి అవకాశం వచ్చినప్పుడెల్లా వాపోవడమేతప్ప జరిగిన కృషి శూన్యం.

అతి ప్రాచీనకాలంలో సంస్కృత నాటకం అత్యుచ్చ స్థితిని అందుకున్నది. ప్రపంచ సాహిత్యంలో దాని స్థానం నిరుపమానమైనది. మరి అన్ని విషయాలలోను సంస్కృత సాహిత్య సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న ఆంధ్ర వాఙ్మయంలో కొన్ని శతాబ్దాల పాటు సరియైన నాటక సాహిత్యమే వెలువడక పోవడం ఎందువల్లనో తెలియదు.

నూరేళ్ళ క్రిందటివరకు తెలుగులో సర్వలక్షణ లక్షితమైన నాటకమే లేదు ఆంగ్ల సంస్కృతి ప్రభావంతో తెలుగులో నాటకాలు రావడం మొదలైనాయి. మూడు నాలుగు దశాబ్దాల క్రిందట తెలుగు నాటకరంగం చెప్పుకోదగిన అభివృద్ధినే సాధించింది. కాని, దానికి కొన్ని సంప్రదాయాలు, మర్యాదలు, మంచి, చెడ్డ రూపొందుతున్న తరుణంలో దాని పురోభివృద్ధికి తిరిగి విఘాతం కలిగింది.

ఈనాడు తెలుగు నాటక రంగంలో పూర్తిగా కృషి జరగడంలేదని చెప్పలేము. ఔత్సాహికులైన నాటక కర్తలు, నటీనట బృందాలవారు యథాశక్తిగా రంగస్థలానికి సేవచేస్తూనే వున్నారు. కాని, వారి వైయక్తిక శక్తియుక్తులను మించిన అనేక పరిస్థితులు మన నాటక రంగాన్ని క్రుంగదీస్తున్నాయి. సాటి భారతీయ భాషలలో ముఖ్యంగా బెంగాలీ, మరాఠీ, తమిళ నాటకరంగాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం ఎంతో వెనుకబడివుంది.

ఆంధ్రప్రదేశ్ అవతరించక ముందు స్వభాషా రాష్ట్రం వస్తే మన భాషకు, సంస్కృతికి దోహదం జరుగుతుందని ఎన్నో ఆశలైతే వుండేవి కాని, అవి ఏవీ జరగనే లేదు. ముఖ్యంగా మన నాటకరంగం పునరుద్ధరణ అడియాసగానే మిగిలిపోయింది.

దీనికి మాకు తోస్తున్న ఒక కారణం— మనకు జాతీయ స్థాయిలోగాని, రాష్ట్ర స్థాయిలోగాని శాశ్వత ప్రాతిపదికపై నాటక రంగం లేదు. బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, ఐర్లెండు మొదలైన దేశాలలో నేషనల్ థియేటర్ వున్నది. రష్యావంటి కమ్యూనిస్టు దేశాలలో చెప్పనక్కరలేదు, కాని, మన దేశంలో ఇది మృగ్యం. ఢిల్లీలోనే మనకు సరియైన జాతీయ నాటకరంగం లేదు; రాష్ట్రాలలోను లేదు.

నేషనల్ థియేటర్ లేనిదే ఉత్తమ నాటకాలు వెలువడవు. ముఖ్యంగా ప్రయోగాత్మకమైన నాటక సాహిత్యం వెలువడదు. నాటక కర్తలకు ప్రోత్సాహం లభించదు. నటీనట బృందాలు రావు; డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు రారు.

యూరపియన్ దేశాలలో ప్రసిద్ధ నాటక కర్తలు ఇంచుమించుగా అందరు ఏదో ఒక సుశిక్షితమైన, దృఢప్రాతిపదిక గల నాటక బృందానికి, థియేటరుకు అంటిపెట్టుకుని రచన సాగించినవారే. షేక్స్పియర్, మోలియర్, ఇబ్సెన్, చెకోవ్ మొదలైనవారికి ఒక్కొక్క బృందంతో సన్నిహిత సంబంధం వుండేది. ఆ బృందాన్ని, దాని రంగస్థలాన్ని, దాని డైరెక్టరును దృష్టిలో పెటుకుని వారు నాటకాలు రచించేవారు. అటి నాటకాలే విజయవంతమాతాయి. మన రాష్ట్రంలో కూడా ఒకప్పుడు ఇట్టి చక్కని సంప్రదాయం వుండేది

దాన్ని పునరుద్ధరించడానికి తిరిగి బృహత్ప్రయత్నం జరగాలి. హైదరాబాదులో రవీంద్రభారతి వంటి భవనం వున్నంతమాత్రాన చాలదు. దానికి సంబంధించిన ఒకటో, రెండో నాటక సమాజాలు, కొందరు ఉత్తమ నాటక కర్తలు, కొన్ని నాటకాలు, శాశ్వత నటీనట బృందాలు, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు వుండాలి. అట్టి భవనాలు ఖ్యాతమైన కేంద్రాలన్నిటిలో వుండాలి.

ఈ దోరణిలో కాకపోయినా, సుమారు చుప్పది ఏళ్ళనుంచి క్షీణదశలో వున్న మన నాటకరంగాన్ని పునరుద్ధరించడానికి యథాశక్తి కృషిచేస్తున్నసంస్థ ఆంధ్ర నాటకకళా పరిషత్తు. ఆదిలో దానికి గూడవల్లి రామబ్రహ్మం, బళ్లారి రాఘవ వంటి ఉద్దండుల సేవలు లభించాయి. వారి తర్వాత ఇటివల కొన్నేళ్లుగా శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ వసలసూర్యచంద్రరావు, శ్రీ యర్రోజు సూధవాచార్యులు, తెరవెనుకనుంచి అయినా గంభీరమైన భక్తితో శ్రీ కొజ వెంకట్రామయ్యవంటి వారి సేవలు దానికి లభిస్తున్నాయి. మొన్న ఏలూరులో జరిగినది దాని 25వ వార్షికోత్సవం. ఇప్పటికి సుమారు ఇరవై వరకు పోటీలను అది నిర్వహించింది. ఇదంతా ప్రశంసార్హమే. కాని, ఇంతటితో సంతృప్తి చెందక ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత నాటక రంగ స్థాపనకు సంగీత, నాటక అకాడమీ వంటి సంస్థల సహాయంతో అది కృషిచేయాలి. ఇట్టి కృషికి అది అన్ని విధాల అర్హమైనది కూడా.

అసెంబ్లీ రద్దుకు గవర్నర్‌కు గల అధికారాలు

(నిన్నటి సంచిక తరువాయి)

బ్రిటన్‌లో రాజరికానికి ఎలాంటి అధికారాలు వున్నప్పటికీ కాలక్రమేణా అక్కడి ప్రభుత్వాన్ని పాలించే కొన్ని సంప్రదాయాలు ఏర్పడ్డాయి. ఇండియాలో మనం రాజ్యాంగానికి ఎంతకలవయినా మారేమో అక్కడి సంప్రదాయాలకు కూడా అంత విలువను యిస్తారు. కాగా, మన రాజ్యాంగ నిర్మాతలు మన ప్రభుత్వ వ్యవస్థను బ్రిటన్‌లోని పద్ధతులనే ప్రాతిపదికగా తీసుకున్నందున అక్కడి రాజరికాన్ని బట్టలంచేసే సంప్రదాయాలే ఇక్కడి మన గవర్నర్లకు కూడా వర్తిస్తాయి.

ప్రివీ కౌన్సిల్ సలహాపైనే బ్రిటిషురాణి పార్లమెంటును ప్రొరోగ్ చేయడంకాని, రద్దు చేయడంకాని జరుగుతుందన్నది నిజంకాదు: ఈ సందర్భంలో ప్రివీ కౌన్సిల్ అంటే బ్రిటిషు మంత్రివర్గమేనని చెప్పుకోవాలి. ఇండియాలో తత్తుల్యమైనది మంత్రివర్గమే. ఈ సందర్భంలో రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలనే మనం మార్గదర్శకంగా తీసుకొనదలచుకుంటే, గవర్నర్లకు విధుల నిర్వహణలో సలహా లివ్వడానికి ఒక మంత్రివర్గం వుంటుందని రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలో ఒక క్లాజును చేర్చిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. దీన్ని బట్టి రాష్ట్ర శాసనసభ రద్దుకు సంబంధించి ముఖ్యమంత్రి, ఆయనమంత్రులు చెప్పినవిధంగా గవర్నర్ నడచుకొనక తప్పదని స్పష్టమవుతున్నది.

గవర్నర్ రాష్ట్ర శాసన నిర్మాణ వ్యవస్థలో భాగం కాబట్టి అసెంబ్లీని రద్దుచేయడానికి కాని, ప్రొరోగ్ చేయడానికి కాని అవసరమైన అధికారం రాష్ట్రాధినేతగా కాకశాసనసభ్యుడు సంస్థలో భాగంగామాత్రమే అయనకు సంక్రమిస్తున్నదని దీని అర్థంకాదు. నిజానికి, అయన రాష్ట్రాధినేత కాబట్టే శాసనసభ్యుడు సంస్థలో అయనలభిన్నభాగమైనాడు. గవర్నరు అంటే ఆద్యంతం అయన రాష్ట్రాధినేతే. అలా కాకపోతే, అయనకు నియమనవసరముండేది. ముఖ్యమంత్రికోరితే, అసెంబ్లీని రద్దుచేయకుండా గవర్నరు వుండలేడు. కాగా, అసెంబ్లీని అది ఏర్పడిన సంవత్సరంలోగా రద్దుచేయాలనే సంప్రదాయాన్ని మనం నెలకొల్పవచ్చు.

ఈ వాదాన్ని బలపరచుకొనడానికి ఈ కింది రాజ్యాంగ నిర్మాణుల వాక్యాలను ఉల్లేఖించవచ్చు:

కామన్స్ సభ విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రివర్గం అధికారంనుంచి వైదొలగాలని సర్ పి. బి. కీత్ పేర్కొన్నాడు.

రద్దుకాని మంత్రివర్గం రనుక కోరినట్టయితే కామన్స్ సభను సాధారణంగా రాణి రద్దుచేయవలసి వుంటుంది.

"కామన్స్ సభ రద్దు అయిన తర్వాత జరిగే ఎన్నికలలో ప్రజలు అప్పటికి అమలులో వున్న మంత్రి వర్గానికి అనుకూలంగా ఓటు చేయకపోతే ప్రతిపక్షానికి స్పష్టమైన మెజారిటీ వచ్చిందనిభావిస్తే, ఆ మంత్రివర్గం అధికారంనుంచి వైదొలగాలి. లేకపోతే, కామన్సులో తనకు వ్యతిరేకంగా వోటింగ్ జరిగేవరకు ఆ మంత్రివర్గం నిరీక్షించవచ్చు కాని, ఆ మంత్రివర్గం రెండవసారి కామన్స్ సభను రద్దుచేయవ. నిందిగా కోరకూడదు: కోరినా, రాణి అంగీకరించ కూడదు."

శ్రీ కీత్ ఇంకా ఇలా అంటాడు:

"మంత్రి వర్గం కామన్స్ సభను రద్దును కోరినప్పుడు రాణి దాన్నితిరస్కరించవచ్చు. అలా రాణి తిరస్కరించ వచ్చునని విక్టోరియా మహారాణి అభిప్రాయం వున్నది. కాని, 1558లో లార్డ్ అబర్డీన్ చెప్పిన దాన్ని బట్టి అయన అలా రాణి వ్యవహరించ దాన్ని సమర్థించలేదని స్పష్టమవుతున్నది"

"లా అవ్ కాన్‌స్టిట్యూషన్" అనే తన గ్రంథంలో డైసీ ఇలా పేర్కొన్నాడు:

"కామన్స్ సభకి మెజారిటీ విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రి వర్గం కామన్స్ రద్దును కోరడానికి హక్కు కలిగివుంటుంది. కామన్స్ సభ రద్దును కోరడమంటే ప్రజలను విజ్ఞప్తి చేయడమన్నమాట."

ఈ అభిప్రాయంలో కీత్ కీత్‌కూడా "కామన్స్ సభ రద్దు చేయాలని విజ్ఞప్తి చేయడమంటే కామన్స్ సభ తీర్పుపై అంతిమ న్యాయాధికారాలున్న వాటిపై అప్పీలు చేయడమన్న మాట" అని పేర్కొన్నాడు.

ప్రొఫెసర్ లాస్కీ తన "పార్లమెంటరీ గవర్నమెంట్ ఇన్ ఇంగ్లాండ్" అన్న గ్రంథంలో ఇలా వ్రాశాడు.

"మంత్రుల సలహాపై రాణి వ్యవహరించాలి. మన రాజకీయ వ్యవస్థలో ఇది ముఖ్యమైన విషయం. కామన్స్‌సభను రద్దుచేయడమంటే, ప్రభుత్వ బాధ్యతను పూర్తిగా ప్రజలపై పెట్టడమన్నమాట."

1558లో లార్డ్ అబర్డీన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాడు.

రాజ్యాంగ యంత్రం భగ్నమైనప్పుడే రాజ్యాంగంలోని 185వ సూత్రంకింద గవర్నర్ అసెంబ్లీని రద్దు చేయవచ్చునని కొందరు మితవాద రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం. రాజ్యాంగంలోని 174(2)(బి) కింద వ్యవహరించే హక్కు గవర్నరికులేదని వీరివాదం. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ కేవలం రాష్ట్ర ప్రతినిధి మాత్రమేనని, గవర్నర్‌ను వియమించేది రాష్ట్రపతియేనని వీరు అంటారు.

ఈ అభిప్రాయం సరైనదికాదు. ఒక వ్యక్తిని పరోక్షంగా శక్తి నియమిస్తున్నాడంటే నియమించబడిన వ్యక్తి అధికారాలలోను, పరులలో సుశిక్షణం కల్పించుటే అధికారం నియమించే వ్యక్తికి వున్నదనికాదు. అలా అయితే, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలను నియమించే రాష్ట్రపతి వారిని తనయిష్టం వచ్చినట్టు శాసనాలను పరిష్కరించవలసిందిగా కోరవచ్చు.

అందువల్ల, ఏకాంటు అనే సిద్ధాంతం నిలవదు. కాబట్టి, కేంద్రం ఆదేశాలకు సంబంధించకుండా రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసే అధికారం గవర్నరుకు వుంది. అలాగే కొత్త ఎన్నికలు జరగవలసిందిగా గవర్నరుకు సలహాఇచ్చే హక్కుకూడా ముఖ్యమంత్రికి వుంది.

ప్రొఫెసర్
సి. ఆర్. రాధీ
రాజకీయ శాస్త్రాధ్యాపకుడు,
బార్ మెమోరియల్ కాలేజి

వార్తలలోనివ్యక్తి

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి

శ్రీ గుర్నాంసింగ్



త్రన విద్యామంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్‌తో పాటు పదహారుగురు సభ్యులు తన పార్టీనుంచి వైదొలగగానే తన ప్రభుత్వం మైనారిటీలో పడిందని గ్రహించి, కాళ్లపట్టుకు లాగకుండా పంజాబ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయడంలో శ్రీ గుర్నాం సింగ్‌కు తొడ్పడింది హైకోర్టు మాజీన్యాయమూర్తిగా అయిన అనుభవం. అదే రాజకీయవేత్తలైతే మరికొన్ని రోజులు పదవిని పట్టుకుని ప్రాకులాడేవారేమో! హైకోర్టు జడ్జిగా పనిచేసినందువల్ల అయన మనస్సు అలాంటి అక్రమానికి అంగీకరించివుండదు.

అయితే, అదు నెలలు సహవాసంచేస్తే వాడుపీరవుతారన్నట్టు. రాజకీయరంగంలో ప్రవేశించి, రాజకీయ వేత్తలతో చెట్టాపట్టాలు పేసుకుని తిరుగుతున్న వారితంగా శ్రీ గుర్నాంసింగ్‌కుకూడా వారి పోకడలు వంటబట్టినందువల్లనే ఆ మధ్య తన ప్రభుత్వానికి అసెంబ్లీలో మెజారిటీ లేకపోయినా, ఆయన ముఖ్యమంత్రి పదవిని వదలలేదు అసెంబ్లీని సమావేశపరచమంటే, దాన్ని చాలా కాలం వాయిదా వేశారు.

శ్రీ గుర్నాంసింగ్ రాజకీయరంగానికి కొత్తవాడే. 1962లోనే అయన రాజకీయరంగంలో ప్రవేశించి, అకాలీ టిక్కెట్టుపై పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. హైకోర్టు జడ్జీ పదవిని నిర్వహించినందున, అయన సహజంగానే కొద్ది నెలలలోనే అసెంబ్లీలో తన ప్రతిభా విశేషాలను ప్రదర్శించారు. 1963 నాటికి అసెంబ్లీలో అకాలీ వర్గానికి నాయకులై, అసమ్మత ప్రతిపక్ష నాయకులైనారు.

లూధియానా జిల్లాకు చెందిన శ్రీ సింగ్ లాహోరులో వి ఫోర్మన్ క్రిస్టియన్ కాలేజిలో చదువుకుని లండన్‌లోని మిడిల్ టెంపుల్ నుంచి "లా" డిగ్రీ తీసుకున్నారు. కాలేజీ రోజులలో అయన మంచి క్రీడాకారుడు.

శ్రీ గుర్నాంసింగ్ 1959 లో హైకోర్టు జడ్జి పదవి నుంచి విరమించి, అకాలీపార్టీలో ప్రవేశించారు. అప్పటి నుంచి అయన ఆ పార్టీకి న్యాయసలహాదారు. అకాలీ దళ్‌లో చీలికలు ఏర్పడినప్పుడు శ్రీ గుర్నాంసింగ్ తారాసింగ్ నాయకత్వాన్ని బలపరిచారు. అయితే, ఆ పార్టీ రెండుగా చీలిపోయినప్పుడు అయన పంజాబ్ లేకేసింగ్‌తో వుండిపోయారు.

మొన్న జనరల్ ఎన్నికల అనంతరం పంజాబ్‌లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడ్డానికి అయన కారకులు. అందువల్ల సహజంగా ఆ ప్రభుత్వానికి అయనే ముఖ్యమంత్రి అయ్యారు. 104 మంది సభ్యులుగల అసెంబ్లీలో ఆ ఫ్రంటుకు అప్పట్లో 54 మంది సభ్యులే వున్నారు. అంటే రెండు ఓట్లు మెజారిటీ అన్నమాట. మరొక ముఖ్యమంత్రి అయితే, ఆ మెజారిటీ [illegible] ప్రభుత్వం నడపడం కష్టం, అయినా, తన వ్యక్తిగత ప్రతిష్ఠకు లోటు రాకుండావేత్తల ఎత్తుగడలను కూడా అసరాగా తీసుకుని శ్రీ గుర్నాంసింగ్ ఇంతవరకు మంత్రివర్గాన్ని నిర్వహించగలిగారు. ఈ ఏడు మిది నెలలలో అయన తన మంత్రివర్గాన్ని ఏడెనిమిదిసార్లు అయినా విస్తరింపజేశారు.

శ్రీ గుర్నాంసింగ్ వయస్సు 68 సంవత్సరాలు.

—టి

★ సాంఖ్య దర్శనం

భారతీయ దర్శనాలలో సాంఖ్యంకంటె ప్రాచీనమైంది లోకాయతం. అయినా సాంఖ్యమే పురాతనమైనదని, ప్రచలిత దర్శనాలలో అది ప్రప్రథమమైనదని శ్రీ సర్వపూర్ణానంద ఉద్ఘాటన, ఇందుకు కారణం లోకాయతాన్ని అసలు ఒక దర్శనంగా అయన గుర్తించక పోవడమే కావచ్చు.

లోకాయతంవలె అదిసాంఖ్యం ఈశ్వరాస్తిత్వాన్ని త్రోసిపుచ్చింది అయితే లోకాయతానికి భిన్నంగా సాంఖ్యం "పురుషుడి" గురించిన్నది. పురుషుడు సృష్టికి కారకుడు కాకపోవచ్చు అదుపుడు అశక్తి. గుణరహితుడు, సాక్షి మాత్రుడు, ఉదాసీనుడు, దుఃఖాద రహితుడు. అయితే, పురుషసాన్నిధ్యంలేనిదే ప్రకృతి సృష్టిక్రియను కొనసాగించలేదని సాంఖ్యం చెబుతుంది. లోకాయతం ఈశ్వరునితోపాటు పురుషుని కూడా గుర్తించదు, ప్రకృతి పొందే ఒక వికృతి వల్లనే సృష్టి జరుగుతుందని లోకాయతం ప్రతిపాదిస్తుంది.

ప్రకృతితోపాటు పురుషుని గుర్తించడం ద్వారా అది వదినసందుగుండా సాంఖ్యంలోకి, నెమ్మదిగా ఈశ్వరుని ప్రవేశపెట్టడం సాధ్యపడింది. ఈశ్వరుడు సాంఖ్యంలో దోటు చేసుకున్న వెంటనే సాంఖ్యానికి శ్రోత్రియం ముసుగు వేసి, ఆస్తికవాదులు దాన్ని షడ్దర్శనాలలో చేర్చారు. వేద ప్రమాణం లేనిది శ్రోత్రియ దర్శనం కాదు కాబట్టి, సాంఖ్యానికి వేద ప్రమాణాలను చూపడానికి ప్రయత్నం జరుగుతున్నది. ప్రమాణాలను ప్రక్కకు నెటకపోతే, మూతి ఇట్టి ప్రయత్నాలకి సరికొత్తదాన్ని కొంత కాలంగా డాక్టర్ అనిమా సెన్ గుప్తా చేస్తున్నది.

ఛాందోగ్యోపనిషత్తులో సాంఖ్య సూత్రా లున్నట్టు ఇదివరలో ఈమె ఒక గ్రంథాన్ని రచించింది.

కఠోపనిషత్తులోకూడా సాంఖ్యసూత్రాలున్నట్టు ఇప్పుడు కొత్తగా ఈమె మరొక గ్రంథాన్ని ప్రచురించింది.

సాంఖ్యాప్రదర్శనంలో సత్యంవుంటే వేద ప్రమాణంవున్నా, లేకపోయినా, అది ధాన్యిస్తుంది; దాంలో సత్యం లేకపోతే వేద ప్రమాణాలను చూపించినా అది కాలూని నిలవలేదు. అయినప్పుడు వేదప్రమాణాల కోసం ప్రాకులాట దేనికో అర్థం కాదు. "శంఖంలో పోసిందే తీర్థం" అన్నట్టు. వేద సమ్మతమైనది సత్యమన్న ధాంధనత్వ ప్రవృత్తి మనలో సరసరాన జరిగింది. ఈ ప్రవృత్తికి అది శంకరాచార్యులు విశేషంగా ప్రాధాన్యం చేశారు.

ఆధునికమైన, విస్తృతార్థకమైన కొన్ని భావాలను ప్రతిపాదించినా, ఇట్టి విధానాలను కొన్నింటిని ప్రవేశపెట్టినా, స్వామి దయానంద సరస్వతి సమస్తానికీ వేదప్రమాణాన్ని, చివరికి ద్రావిడ ప్రాణాయామాన్నైనా సమర్థనీయమే నాదించింది ఈ ప్రవృత్తి ప్రాబల్యం వల్లనే.

పాతవుంతను వదలనిదే కొత్తదారిలో నడవలేము అదే విధంగా వేదాలను. వేద దర్శనం నెలకొనేను. ఎదురొచ్చినవన్నీ దాంలో రాకపోతే, ఏ సూత్ర ధర్మమైనా న్యూనపడుతుంది. వేదసమ్మతంగా భావ వివరం సాధ్యం కాదు. ఈ ప్రాథమిక సత్యాన్ని గుర్తించకపోవడమే సమకాలీనం ఒక నవ దర్శనాన్ని రూపొందించ లేకపోవడానికి ముఖ్యకారణం.

సాంఖ్యానికి వేదప్రమాణాన్ని చూపినంత మాత్రాన దానికి కొత్త అధికారం వస్తుందని, అధ్యాత్మం వస్తుందని మేము నమ్మకపోయినా, డాక్టర్ సెన్ గుప్తా కృషి ఒక ప్రత్యేక దృష్టిగుంచి హర్షిస్తున్నాము. వేదాలలో, ఉపనిషత్తులలో కేవలం వేదాంతాన్ని మాత్రమే ప్రతిపాదిస్తున్నారు పెద్ద ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రచారానికి డాక్టర్ సెన్‌గుప్తా రచన విరుగుడుగా కొంత ఉపకరిస్తుంది. ప్రకృతిని పూర్తిగా త్రోసిపుచ్చే వేదాంతంకంటె, బ్రహ్మమనినా అర్థం లేదనే వేదాంతంకంటె, జగత్తు మాయయనే వేదాంతంకంటె, దొడిదారి ఈశ్వరునికి స్థానం కల్పించబడిన సాంఖ్య దర్శనమే ఎన్నోరెట్ల మేలు. అందువల్ల వేదప్రమాణ సహిత గానైనాసరే సాంఖ్యం గౌరవ ప్రతిపత్తులను పెంచడానికి ప్రయత్నం చేస్తున్న డాక్టర్ సెన్‌గుప్తా కృషి మెచ్చుకోదగిందే.

Katha Upanisad: Samkhya Point of View by Dr. Anima Sen Gupta. M. Sen, 65/64, Moti Mahal, Kanpur, Rs. 7-50.

సెరింగ్ విలువ తగ్గింపు నిర్ణయం

బ్రిటిష్ పార్లమెంటు సమరన

లండన్, నవంబర్ 23—పౌండు స్టర్లింగ్ విలువ తగ్గింపు విషయంపై గురువారాత్రి లేబర్ ప్రభుత్వం బ్రిటిష్ పార్లమెంటు విశ్వాసాన్ని చూరగొన్నది.

ఈ నిర్ణయంపై లేబర్ ప్రభుత్వాన్ని బలపరచుతూ 335 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 248 ఓట్లు వచ్చాయి.

లేబర్ సభ్యుని రాజీనామా

స్టెర్లింగ్ విలువ తగ్గింపు అనేంతగా గత రాత్రి పార్లమెంటులో లేబర్ పార్టీ నుంచి ఒక సభ్యుడు రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన సభ్యుని పేరు రిచర్డ్ కాష. కాష ఇంతిపెందెంటిగా ఇక వ్యవహరించుకొనవలని తలుస్తున్నారు.

ట్రినిడాడ్, టోబాగోల నిర్ణయం

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, నవంబర్ 23—ట్రినిడాడ్, టోబాగోలు కూడా తమ డాలరు విలువను 14.3 శాతం మేరకు తగ్గించాయి.

పశ్చిమ రైల్వే అధికారుల అప్రమత్తత

ఫ్రాంటియర్ మెయిల్ నుంచి అపహరించిన క్యాష్ బాక్సుల పట్టివేత

బొంబాయి, నవంబర్ 23—రోహ్, యిల్ ఖుర్దు నాగ్దాల మధ్య మొన్న రాత్రి బొంబాయి వెళుతున్న ఫ్రాంటియర్ మెయిల్ నుంచి అపహరించబడిన రెండు క్యాష్ బాక్సులు పశ్చిమ రైల్వే అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల తిరిగి దొరకినట్టు తెలుస్తున్నది.

ఫ్రాంటియర్ మెయిల్‌లో రద్దుకావస్తున్న రెండు పెట్టెలను బొంబాయి తీసుకోవడానికి వెడుతున్నారని, రోహ్ యిల్ ఖుర్దు నాగ్దాల మధ్య కొందరు దుండగులు చైన్ లాగి గొలుసు పుచ్చుకున్న రెండు పెట్టెలను క్రిందకు ఎత్తివేసినట్టు రైల్వే అధికారులు తెలిసిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

రైలు ఆగగానే చుట్టుకున్న వెంటనే, క్యాష్ బాక్సులు అపహరించబడినట్టు తెలుసుకున్న రైల్వే అధికారులు మరొక చిన్న ఇంజన్‌లో బయలుదేరి అ మార్గంలో అన్వేషణ జరపగా ఈ పెట్టెలు దొరికాయి.

ఈ సంబంధంగా ఒక వ్యక్తిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొన్నట్టు. దర్యాప్తు కొనసాగుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

విద్యావ్యాప్తికి ఉపగ్రహాల ద్వారా ప్రసారం సమస్యా

న్యూఢిల్లీ, నవంబర్ 23—దేశంలో విద్యావ్యాప్తికి ఉపగ్రహప్రసారాన్ని ఉపయోగించడానికి గల అవకాశాలను పరిశీలించి యునెస్కో బృందం నిన్న ఇక్కడ చర్చలు జరిపింది.

యునెస్కో బృందం కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సేమ్‌కి పాలితో జరిపిన చర్చలలో పైలట్ పథకం క్రింద చేపడవలసిన కార్యక్రమాలను కూడా సమీక్షించింది.

అటువంటి పథకంలో వయోజన విద్యా ప్రాధాన్యం వహించుతుందని యునెస్కో బృందానికి వివరించడం జరిగింది.

లోకంతీరు

"మొన్నటి దాకా ఆవిడ నాతో బాగానే మాట్లాడేది. ఉన్నట్టుండి మాటలు మానేసింది!"

"పంజాబులో ఎం. ఎల్. ఏ. లాగా ఆవిడా పార్టీలు మార్చేశారేమోనన్నమాట!"

"మైనారిటీల దశవరకు త్రిభాషా సూత్రాన్ని అనుసరించాలి"

రాష్ట్ర గవర్నర్ సూచన

హైదరాబాద్, నవంబర్ 23—హైస్కూల్ దశవరకు త్రిభాషా సూత్రాన్ని అనుసరించడమే భాషా సమస్యకు విజ్ఞతతంతమైన పరిష్కారమని రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థాణుపిళ్లై ఇక్కడ ఉదాటించారు.

మహబూబ్‌నగర్ హైయర్ సెకండరీ స్కూలు వజ్రోత్సవాలను నిన్నసాయంత్రం అధ్యక్షతవహిస్తూ శ్రీ పట్టం థాణుపిళ్లై ఈ సూచనను చేశారు.

దేశంలోని అధిక సంఖ్యాకులు మాట్లాడే హిందీ భాషను ప్రజలందరూ అభ్యసించాలని, జాతీయ భాష కావడానికి హిందీ భాషకే అర్హతలుకలవని గవర్నర్ పేర్కొన్నారు. అయితే హిందీని జాతీయ భాషగా అమలు చేయడంలో ఎన్ని తొందర పాటికి రాదని అయన హెచ్చరించార

కలకత్తాలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసుల కాల్పులు

కాంగ్రెసు కార్యాలయాన్ని, బ్యాంకిని, మంత్రుల ఇళ్ళను తగుల బెట్టడానికి యత్నించిన కారణంగా

ఫ్రంట్ నాయకులతో సహా 168 మంది అరెస్టు: రవాణా సర్వీసుల బంద్ : పౌర జీవనం స్తంభన

కలకత్తా, నవంబర్ 22—

కలకత్తాలోను, దాని శివార్లలో గల పారిశ్రామిక ప్రాంతాలలోను దౌర్జన్య చర్యలకు పాల్పడిన అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు నేడు అరుదార్లు కాల్పులు జరిపారు.

నగరంలో బస్సులు, ట్రాములు పూర్తిగా నిలిచిపోవడం వల్ల సాధారణ పౌరజీవనం స్తంభించింది.

పశ్చిమ బెంగాల్‌లో 14 పార్టీల యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ సిద్ధిన్‌కుమార్‌ను నేటి తెల్లవారు ఝామున అరెస్టు చేయగా, మాజీమంత్రి శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ, బంగా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుకుమార్ రాయ్ గార్లను నేటి సాయంత్రం అరెస్టు చేశారు. నేటి సాయంత్రానికి కలకత్తాలో మొత్తం 150 మందిని అరెస్టు చేశారు. పునర్ణయం దిగిన ప్రదర్శకులపై పోలీసులు పలుసార్లు బాష్పవాయువు ప్రయోగించారు.

ఫ్రంట్ మంత్రివర్గాన్ని గద్దెదించి రాష్ట్రపతి పాలన విధించినందుకు నిరసనగా యునైటెడ్ ఫ్రంట్, దానికార్మికసంఘాల రాష్ట్రసమన్వయసంఘం నేడు 24 గంటల సమ్మెకు పిలుపునిచ్చాయి. నిజ్జత్తిని పురస్కరించుకొని ఆగిన హర్తాల్ సందర్భంలో ఈ పరిణామాలు జరిగినవి.

ఆదివారం పోలీసులు దాదాపు 30 రౌండ్లు కాల్పులు జరిపారు.

దక్షిణ కలకత్తాలో పి కంటోన్మెంట్ వద్ద ఒక వ్యక్తి మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. ఆదివారం పలుచోట్ల రోడ్డుపై మరణించిన ఒక వ్యక్తి మృతదేహం కనిపించింది. మధ్యకలకత్తాలో పోలీసు కాల్పులలో ఒకరు మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. ఉత్తర కలకత్తాలో

ఆంధ్ర యూనివర్సిటీ

బి.ఏ., బి.కాం. (ఎన్.ఆర్.) పరీక్ష ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 23—1967 సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో జరిగిన బి. ఏ. బి.కాం. (ఎన్. ఆర్.) డిగ్రీ పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

బి. ఏ.

పార్ట్ I:
ఫస్ట్ క్లాస్ : లేదు
సెకండ్ క్లాస్ : లేదు
థర్డ్ క్లాస్ : 670 మాత్రమే

పార్ట్ I (i) ఇంగ్లీష్ : 1 2 3 4 5 6 8 9 10 12 14 151 52 54 55 56 58 63 67 73 213 19..ఎ 21 22 23 24 35 37 38 45 50 51 55 347 49 51 57 58 59 61 63 69 70 72 73 414 23 25 27 32 35 508 09 66 73 81 85 89 90 664 65 66 69 70 74 76 79 81 82 83 85 86 87 88 89 91 96 706 07 08 09 70 72 76 78 79 80 81 81..ఎ 82 85 87 87..ఏ

పార్ట్ I (ii) లాంగ్వేజ్: 5 9 241 344 46 49 406 515 16 93 672 789 789..ఎ.

పార్ట్ I (iii): జనరల్ ఎడ్యుకేషన్: 6 11 13 152 66 353 55 67 434 36 89 507..ఎ 20 98 663 64

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షాఫలితాలు వెల్లడిస్తారు: 164 74 211 15 19 28 30 32 430 31 523 38 764 65 83.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షాఫలం విడిపోవేరాదు: 247 356 522.

పార్ట్ II

ఫస్ట్ క్లాస్ : లేదు
సెకండ్ క్లాస్ : లేదు
థర్డ్ క్లాస్ : 16 64 178..ఎ 473 533 719 55 58

మాథమాటిక్స్ I కోర్స్: 13 22 25 26 38 39 41 42 43 45 48 53 176..ఎ 240 53 59 69 70 76 78 82 377 442 46 56 57 60 524 601 06 07 09

మ్యాథమాటిక్స్ సెకండ్ కోర్స్: 31 441

మెట్రిక్: 5 11 62 63..ఎ 65 66 71 72 78 82 84 109 11 15 43 86 88 90 92 99 204 87 91 92 321 26 78 81 84 87 88 88..ఎ 90 436 71 72 74 76 77 86 89 531..ఎ 37 42 43 45 50 56 57 58 62 620 23 30 35 36 37 53..ఎ 82 706 08 09 18 18 19 22 27 30 31 33 34 43 57 59.

ఇంటర్మీడియట్: 3 18 20 27 40 41 47 67 71 78 85 86 87 89 90 91 92 99 102 04 06 07 43 49 88 302 03 06 06 10 11..ఎ 13 17 18 20 31 37 39 41 42 81 92 96 97 99 441 48 49 53 69 83 84 86 88 92 93 94 526 47 52 54 81 93 606..ఎ 38 39 39 41 47 48 746 47 48 50 51 [illegible] 5 37 38 70 78 106 08 14 [illegible] 20..ఎ 39 50 77 94 95 209 85 [illegible] 67 69 81 91 92 97 98 98..ఎ 300 [illegible] 28 34 35 91 92 345 48 54 71 72 [illegible] 76 96 99 525 28 35 47 45 47 94 [illegible] 620 21 23 31 [illegible] 58 82 85 88 89 703 04 09 13 14 18 22 33 36..ఎ 37 38 53 54

ఏలూరు: 639 మాత్రమే
నైట్ కాలేజీ: లేదు
పోస్టియాలజీ: 109 177 328 556 757
పోస్టల్ వర్క్: 137 141
జాగ్రఫీ: లేదు.
తెలుగు: 204 375 501 653..ఏ
హిందీ: లేదు

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు పరీక్షాఫలితాలు: 13 63 77 116 17 19 20 21 22 23 24 25 26 27 29 30 31 35 72 76 80 82 87 93 205 08 54 55 330 31 32 33 34 76 80 82 404 15 40 502 23 31 32 40 41 55 61 63 64 655 56 93 705 06 26 60

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షాఫలితాలు విడిపోవేరాదు: 247 444 522 622

బి. కాం.

పార్ట్..I: ఫస్ట్ క్లాస్ లేదు
సెకండ్ క్లాస్ : లేదు
థర్డ్ క్లాస్ : లేదు

పార్ట్..I (i) ఇంగ్లీషు: 4 34 39 నుంచి 45 47 48 51 55 56 83 84 86 90 96 101 03 29 నుంచి 36 39 44 68 నుంచి 72 74 75 77 78

పార్ట్..I (ii) హిందీ: 2 5 6 7 34 52 58 61 93 127 129 130 142

పార్ట్..I (iii) జనరల్ ఎడ్యుకేషన్: 37 93 132 140 141 142

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థి పరీక్షాఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు. 92

ఇండియాకు బల్గేరియా కానుక

న్యూఢిల్లీ, నవంబర్ 23— బల్గేరియా నేడు ఇక్కడి ఇండియాలో జరిగిన ఉత్సవంలో అందు ట్రాక్టర్లతో పాటు పెట్రోలియం వ్యవసాయ పరికరాలను బహూకరించింది. భారత వ్యవసాయ పుంజం. ఇవి అన్ని "మానవాళికి విలువైన కానుక" అని బల్గేరియా రాయబారి శ్రీ సి. దిమిత్రోవ్ అభివర్ణించారు.

ఆయన తమ బహూమానాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ సింధేకు అందజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో రెండవ రోజు హర్తాళ్

చెదురుమదురు సంఘటనలు తప్ప పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్టు వార్తలు

నేటి నుంచి తిరిగి తమ విధులను నిర్వర్తించవలసిందిగా వర్కర్లకు, ఉద్యోగులకు ఫ్రంట్ నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, నవంబర్ 23—

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని రద్దుచేసినందుకు నిరసనగా రెండు రోజులపాటు హర్తాళ్ జరిపాలని ఫ్రంట్, సంగ్రామ సమితి సంయుక్తంగా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని నేడు రెండవ రోజు కూడా సమ్మె జరుగుతున్నది.

చెదురుమదురుగా జరిగిన ఏవో స్వల్ప సంఘటనలుతప్ప మొత్తంమీద సమ్మె ప్రశాంతంగానే జరిగింది కలకత్తా నగరంలో నేడు షాపులన్నీ మూసివేయబడ్డాయి. రోడ్లమీద ఒక్క బస్సు కూడా తిరగలేదు.

వ్యవధి తక్కువ అయినప్పటికీ తమకూ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అయిన విజ్ఞప్తిని పురస్కరించుకొని రెండు రోజులపాటు సమ్మెను జరిపిన వర్కర్లను ఉద్యోగులను రేపటి నుంచి తిరిగి విధులకు హాజరవ్వవలసిందిగా ఫ్రంటు నాయకులు కోరారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ అధ్యక్షతన ఫ్రంట్ సమావేశం జరిగింది. వర్కర్లు తమ ప్రతిపాదనలు ఉద్యమాన్ని విరమించేస్తూనే ఉండాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. 29 వ తేదీన చట్టసభ లోపల గవర్నర్ అసెంబ్లీని సమావేశపరచి నందున ముందు ముందు ఇంకా పెద్ద పోరాటాలు జరపవలసి రావచ్చునని ఫ్రంటు సమావేశంలో హెచ్చరించబడింది.

మన జీవితాలను ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి 29 వ తేదీన అటు తర్వాత కూడా మనం మన శక్తి యుక్తులను సమీకరించాలని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

డాక్టర్ పి. సి. ఘోష్ ఆక్రమప్రతుత్వం రక్తపాతంతోను, బాలిసుల హింసాకాండతోను, సైనిక బలంతోను అధికారంలోకి వచ్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

వరుస సమావేశాలు ప్రదర్శనల ద్వారా రాజ్యాంగ విరుద్ధమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెల్పే తమ హక్కును వినియోగించుకోవలసిందిగా ప్రజలకు ఫ్రంట్ విజ్ఞప్తి చేసింది.

నేటి తెల్లవారుఝామున కలకత్తా కాలేజీ స్ట్రీట్ జంక్షన్‌లో విస్ఫోటించిన బాంబుతో ఒకటి జరిగింది. బౌ బజారులో ఒక రేవన్ షాపుపై ఒక ప్రతుత్వర బాంబుదాడిని కొందరు రౌడీలు తమపై బెట్టారు.

ఎక్కువ సమయం సంభవించకుండానే అగ్నిమాపకదళంవారు మంటలను ఆర్పారు.

పోలీసులు అక్కడకు రాగానే రౌడీలు అక్కడినుంచి కారులో ఉడ్డి చెప్పారు.

సెంట్రల్ కలకత్తాలో బౌ బజారులో గల భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు ముందు గుమికూడిన ఉద్రిక్తులైన ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు ఆనేక సార్లు బాష్పవాయువును ప్రయోగం చేశారు.

పోలీసు కథనం ప్రకారం యునైటెడ్ ఫ్రంట్‌ను పరిస్థితిని ఒక పెద్ద ప్రదర్శనల గుంపు కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు ముందు గుమికూడినదని తెలుస్తున్నది. నగరంలో అమలులో ఉన్న 144 సెక్షన్‌ను ధిక్కరించి వారు అక్కడ గుమికూడారు. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో వాయువుల సమావేశం జరుగుతున్నది. గుంపును చెదరిపోవలసిందిగా పోలీసులు కోరినప్పుడు వారు పోలీసులపై రాళ్ళు రువ్వారు. పరిణామంగా అనేక మంది పోలీసులు గాయపడ్డారు. ఆ తరువాత పోలీసులు అనేకసార్లు బాష్పవాయువును గాల్చి చేశారు.

దక్షిణ కలకత్తాలో టాలిగంజ్ ప్రాంతంలో గోవింద పూర్ లెవల్ క్రాసింగ్ వద్ద ప్రదర్శకులు రైళ్ళను నిల్చి అంటించడానికి ప్రయత్నించగా పోలీసులు రెండు సార్లు వారిపై కాల్పులు జరిపారు.

పోలీసుల కథనం ప్రకారం గోవింద పూర్‌కు చెందిన అనేక మంది ప్రజలు క్రాసింగ్ దగ్గర పిలాఫ్ళ్ళే రైలును ఆపడానికి తగుంబెట్టడానికి ప్రయత్నించారనీ, అప్పుడు పోలీసులు వారిపై కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

కాల్పులవల్ల ఎవరూ చనిపోలేదని తెలుస్తున్నది. ఈ సంఘటనను పురస్కరించుకొని 14 మందిని అరెస్టు చేశారు. ఒక పెట్రోలు బాంబును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెండవ రోజు హర్తాళ్

నగరంలో 48 గంటలపాటు ప్రకటించిన హర్తాళ్, సమ్మె రెండవ రోజులో పడింది. బస్సులు లేవు నేడు రోడ్లమీద జనం లేదు.

చిన్న కొన్ని ప్రైవేటు కార్లు, టాక్సీలు రోడ్లు మీద తిరిగాయి. కాని నేడు మాత్రం ఇవి కూడా రోడ్లమీద తిరగడం మానివేశాయి.

నగరంలో అన్ని ప్రాంతాలలో షాపులు బజార్లు మూసివేసి ఉన్నాయి రోడ్డు ప్రక్కల ఉండే స్టాల్స్, రెస్టారెంట్స్ కూడ తెరవబడలేదు.

14 పార్టీలకు చెందిన యునైటెడ్ ఫ్రంట్ భోపాల్ వార్త.

32 మంది సంతానాన్ని కన్న మహిళ

బ్రాసిలియా, నవంబర్ 23— 45 సంవత్సరాల వయస్సు గల ఒక స్త్రీ మొన్న ఇక్కడి తన 32 వ శిశువును కన్నది. అభివృద్ధిచెందిన ఈ ఎదుగుదల శిశువుకు వి ఒక పూర్తిగా ఆమె వివరిస్తున్నది.

మిస్ మెరియా కార్నేలియోసాలాసనే మహిళ 14 సంవత్సరాల వయస్సులో రైతుమనిషితో తన సొంతానా వివాహం చేసుకుంది. 52 సంవత్సరాల వయస్సు గల తండ్రి బరువు 275 పౌండ్లు.

కలిఫోర్నియాలో భారీ వర్షాలు

22 మంది మృతి: లక్షలకొద్దీ ఆస్తి నష్టం

లాస్ ఏంజెల్స్, నవంబర్ 23— గతవారం నుంచి దక్షిణ కాలిఫోర్నియాలో కురిసిన భారీ వర్షాలవల్ల అనేక లక్షల డాలర్ల ఆస్తి నష్టంతోపాటు 22 మంది వ్యక్తులు మరణించారు.

నిన్నటి నుంచి (బుధవారం) వర్షం తూర్పువైపుకు ప్రయాణం సాగించింది.

మూడు రోజులపాటు కరాచీగా కురిసిన ఇంతటి వర్షం గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ కురవలేదని తెలుస్తున్నది.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ సర్వీసుల రద్దు

నేటి ఉదయం కలకత్తా నుంచి ఢిల్లీకి వెళ్ళే కారవెల్ విమానం మినహాగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన అన్ని సర్వీసులు రద్దుచేయబడ్డాయి.

పశ్చిమ దేశాలకు వెళ్ళవలసిన ఇండియన్ నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానాలు నేడు డిల్లీలో దిగకుండా నేరుగా కరాచీకి దిగాయి.

తూర్పు రైల్వే సర్వీసు

తూర్పు రైల్వేకు చెందిన అధికారుల కథనం ప్రకారం దూరంనుంచి హౌరా రావలసిన రైళ్ళు వస్తున్నాయి. కాని స్థానిక రైలు ప్రయాణాలను కదిపివేయబోవేరోనని పాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

బర్దాన్‌కు సమీపంలో రసూల్‌పూర్ వద్ద ప్రదర్శకులు రైలుమార్గంపై కూర్చుని రాకపోకలను అవరోధం కలిగించినట్లు వార్తలు వచ్చాయి.

పశ్చిమ బెంగాల్‌లో హౌరీసహర్, హుస్సాబాద్, మరికొన్ని ప్రదేశాలలో రైళ్ళరాకపోకలకు అవరోధం కలిగించారు.

ఆగ్నేయ రైల్వేలో సుదూర ప్రాంతం రైళ్ళు ఎట్టి అవరోధం లేకుండా రాకపోకలు సాగిస్తున్నాయి.

పోలీసు అధికారులు చెప్పేదాన్ని బట్టి హర్తాళ్ విజయవంతంగా జరిగింది. తూర్పు రైల్వేలో ఏవో కొన్ని స్వల్పమైన సంఘటనలు మినహా నేటి ఉదయం 9.30 గంటల వరకు చెప్పుకోదగిన సంఘటనలేవీ జరగలేదని తెలుస్తున్నది.

కర్ఫ్యూ విధింపు

24 పరగణా జిల్లాకు చెందిన బారక్‌పూర్ సబ్‌డివిజన్‌లో పానిహాటీ, కమర్హాటీ బర్దా ఉత్తర దండం ముని పరిధి ప్రాంతాలలో నేటి మధ్యాహ్నం రెండు గంటలనుంచి 17 గంటలపాటు కర్ఫ్యూ విధించబడింది.

వర్కర్లలోని ఇరువర్గాలవధ్య చెలరేగిన సంఘర్షణలదృష్ట్యా కర్ఫ్యూ విధించడం అవసరమైనట్టు తెలుస్తున్నది పానిహాటీలో జరిగిన సంఘర్షణలో ఒక వ్యక్తిమరణించాడు.

అనేకమందిని అరెస్టు చేసినట్టు పోలీసులు చెప్పారు. ఈ సంఘర్షణలలో పోలీసులుకూడ చాలా మంది గాయపడినట్టు తెలుస్తున్నది. అయితే గాయపడినవారి సంఖ్యను గురించి వివరాలేమీ తెలియరాలేదు.

"కబీర్ వర్గం ద్రోహం చేసింది"

బెంగాల్ సంఘటనలపై భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ సిన్హా ప్రకటన

పాట్నా, నవంబర్ 23— "శ్రీ హుమయూన్ కబీర్, అయన మిత్రులు మమ్మల్ని ద్రోహంచేసి అవతలి పక్షంతో చేతులు కలిపారని" భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు బీహారు ముఖ్యమంత్రి అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నిన్న ఇక్కడ అన్నారు.

పశ్చిమబెంగాలులో కబీర్, అజయ్‌ముఖర్జీ వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడానికి గత సంగళవారం కలకత్తా వెళ్ళిన శ్రీ సిన్హా పైవిధంగా అన్నారు. ఇండోర్‌లో జరిగిన భారతీయ క్రాంతిదళ్ బెంగాల్ వ్యవహారాలను చక్కబరచడానికి అయిదుగురు సభ్యులతో కూడిన సంఘాన్ని నియమించింది. శ్రీ సిన్హా వెంట కమిటీలోని మరొక ఇద్దరు సభ్యులు శ్రీ డి. కె. కుంతే, ఉత్తర ప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ కర్మ కలకత్తా వచ్చారు.

ఈ ఇద్దరు నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం తాము కబీర్ వర్గంవారి తీరు క్రమశిక్షణ చర్య తీసుకోబోతున్నట్టు బీహారు ముఖ్యమంత్రి అన్నారు.

మాజీ మంత్రివర్గం లో వి వ్యక్తులు పై వ్యాఖ్యానిస్తూ అయితో కొలం కొనసాగవని శ్రీ సిన్హా అన్నారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం దాదాపు అయిదు లక్షల జనుల దియ్యాన్ని రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి చేయనున్నట్టు భోపాల్ వార్త.

మంగళ ఆనకట్ట

ప్రారంభోత్సవంలో ఇండియా ప్రతినిధి పాల్గొన్నందుకు లోకసభలో విమర్శ

పాకిస్తాన్ పట్ల "అమిత్ర" వైఖరిని అవలంబించడం మనకు ఇష్టం లేదని మురార్జీ దేశాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 23—

మంగళ డాం ప్రారంభోత్సవానికి పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ హాజరుకావడంలో గల ఔచిత్యాన్ని గురించి నేడు లోకసభలో ప్రతిపక్ష నాయకులు సవాల్ చేశారు.

డాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇండియా ప్రతినిధి పాల్గొనడంలో తప్పేమీ లేదని ఉప ఎధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ చెప్పారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇండియా ప్రతినిధు లెవ్వరూ హాజరుకాకపోవడం "అమిత్రత్వం" కాగలదని అయన అన్నారు. పాకిస్తాన్ పట్ల అమిత్రత్వంతో వ్యవహరించాలని మనం అనుకోవడం లేదని అయన అన్నారు.

ప్రారంభంలో శ్రీ సోలంకి అడిగిన తక్కువ సంఖ్యగల ప్రశ్నకు సమాధానంగా మంగళ డాం పూర్తి అయినదగ్గర నుంచి నీరు జలాలు ఒప్పందాన్ని పురస్కరించుకొని 21 వ తేదీ నుంచి ఫిరోజ్‌పూర్ వద్ద పాకిస్తానీకు సరఫరా చేసే నీటిని ఇండియా తగించిందని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

పాకిస్తాన్ అక్రమంగా స్వాధీనం చేసుకున్న జమ్మూ - కాశ్మీర్ ప్రాంతంలో నిర్మించబడిన మంగళడాం ప్రారంభోత్సవానికి ఇండియా ప్రతినిధిని పంపాలని ప్రశ్నించిన శ్రీయుతులు సి. థాయ్, ప్రకాశ్ వీరేశాస్త్రి తదితరులు ప్రశ్నించారు.

మనకు సదీజలాల వుపయోగం ఎక్కువగా వు దిగువనే ర్నష్టతో పొరుగుదేశాల వారివి మన భూభాగాలు అక్రమించుకునే అట్టు బోత్సహించడం ప్రభుత్వ విధానమా అని శ్రీనాథ్ పాయ్ ప్రశ్నించారు.

డాక్టర్ కె. ఎల్. రావు, మంగళ డాంపు ప్రత్యేకించడాన్నికూడ శ్రీ నాథ్ పాయ్ విమర్శించారు.

మంగళడాం కొంత పాకిస్తాన్ భూభాగంలోను మరికొంత పాకిస్తాన్ అక్రమించిన ఇండియా భూభాగంలోను నిర్మించబడిందని డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

సింధు జలాల ఒప్పందంలో ఇండియా సార్వభౌమాధికారాలను వదిలుకునే ప్రశ్నలేదని స్పష్టం చేసుబడిందని అయన అన్నారు.

మంగళ డాం ప్రారంభోత్సవానికి తాను హాజరయ్యే ప్రశ్నలేదని, పార్లమెంటులో పని ఉండడమే అందుకు కారణమని అయన అన్నారు. డాం త్వరలో పూర్తికావడం ఇండియాకు మందిని కొబట్టి ప్రారంభోత్సవానికి మన ప్రతినిధిని పంపడంలో తప్పేమీ లేదని అయన అన్నారు.

"దేశానికే నాయకుడు"

తారాసింగ్ స్మృతికి లోకసభలో స్పీకర్, ఇతర నాయకుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 23—

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ స్మృతికి లోకసభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

మాస్టర్ తారాసింగ్ కేవలం పంజాబ్‌కే నాయకుడుకాదని మొత్తం దేశానికే నాయకుడని స్పీకర్, తదితర నాయకులు జోహారు అర్పించారు.

మాస్టర్ తారాసింగ్ మృతికి సంతాప సూచకంగా పని ఒక నిముషం సేపు మౌనం పాటించింది.

నేడు పని కార్యక్రమాలు ప్రారంభించే ముందుగా, మాస్టర్ తారాసింగ్ స్మృతికి పని జోహారులర్పించింది.

స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ, దేశానికి అత్యంతభక్తిపరుడైన తారాసింగ్ సేవచేశారని, అన్ని వర్గాల వారు ఆయనను గౌరవించే వారని అన్నారు. మాస్టర్ తారాసింగ్ మృతి కేవలం సిక్కులకు మాత్రమే కాకుండా మొత్తం దేశ ప్రజలకే తీరనిలోటు అని స్పీకర్ జోహారులర్పించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ, "స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులలో తారాసింగ్ ఒకరు. ఆయన త్యాగశీలి. కార్యదక్షత పాటిలేనిది. ఆయన మృతి దేశానికి తీరనిలోటు" అని శ్రద్ధాంజలి ఘటించారు.

"తారాసింగ్ కేవలం సిక్కులకే కాకుండా మొత్తం దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలకు ఎనలేని కృషి చేశారు. ఎంతోమంది రాష్ట్రాలు తాను ఆశించిన రూపంలో ఏర్పడకపోయిన నేటికీ ఎంతో మంది రాష్ట్రం అవతరణకు శ్రీ తారాసింగ్ మూలకారకుడు" అని స్వతంత్ర గ్రూప్ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా జోహారు అర్పించారు.

జనసంఘ్ గ్రూప్ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ మాట్లాడుతూ, "వృద్ధనాయకులు ఒక్కరొక్కరే మృతిచెందుతున్నారు. ధైర్యసాహసాలకు మాస్టర్ తారాసింగ్ మారుపేరు" అని జోహారు అర్పించారు.

డి.ఎం.కె నాయకుడు శ్రీ కె అంబళగన్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలు తమ జాతుల్ని సాధనకోసం ఎన్ని త్యాగాలైనా సిద్ధం కాగలరని మాస్టర్ తారాసింగ్ జీవితం నిరూపించిన్నదని అన్నారు.

మాస్టర్ తారాసింగ్ తన జీవితాంతం సిక్కుయాత్రలో "ఉక్కు మనిషిగా" వ్యవహరించారని శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ అన్నారు.

ఎస్ ఎస్.పి నాయకుడు శ్రీ మధులిమాయే మాట్లాడుతూ, అన్ని వర్గాల మధ్య సమైక్యత సాధించడమే మాస్టర్ తారాసింగ్‌కు సరిఅయిన స్మారక చిహ్నం ఏర్పరచడమని అన్నారు.

శ్రీ పి. రామమూర్తి, (అతివాద కమ్యూనిస్టు) శ్రీ హేమ్ దాదువా (పి.ఎస్.పి.), లు కూడా మాస్టర్ తారాసింగ్ స్మృతికి జోహారు అర్పించారు.

మాస్టర్ అకాలీ దళ్ అధ్యక్షుడు గియాని భూపేందర్ సింగ్, ప్రధాన కార్యదర్శి సర్దార్ అజ్జాసింగ్, కార్యదర్శి గియాని అజ్మీర్‌సింగ్, మాస్టర్‌తారాసింగ్ భార్య, తదితర కుటుంబ సభ్యులు వ్యాసలో కూర్చున్నారు.

మాస్టర్ తారాసింగ్ మృతికి రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 23— అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నిన్న పంజాబు గవర్నరుకు ఒక సందేశం పంపారు.

మద్రాసు గవర్నరు శ్రద్ధాంజలి

మద్రాసు, నవంబర్ 23— మాస్టర్ తారాసింగ్ మృతికి మద్రాసు గవర్నర్ శ్రీ ఉజ్జలసింగ్ తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఒక సందేశం పంపాడు. రాజకీయ విషయాలలో అయనతో భేదించబడ్డునని, అయితే అయన స్వార్థరహిత, త్యాగనిరతి అందరి గౌరవానికిపాత్రమైనదని శ్రీ ఉజ్జల్ సింగ్ జోహారు అర్పించారు.

హరియానా గవర్నరు సంతాపం

చండీఘర్, నవంబర్ 23— మాస్టర్ తారాసింగ్ మరణవార్త తెలుసి "దిగ్భ్రాంతి" కలిగించినదని హరియానా గవర్నర్ శ్రీ టి. ఎన్. చక్రవర్తి పేర్కొన్నారు. మాస్టర్ తారాసింగ్ కుటుంబ సభ్యులకు శ్రీ టి ఎన్. చక్రవర్తి తమ సానుభూతిని తెలియజేశారు.

కేరళ ముఖ్యమంత్రి సానుతాపం

త్రివేండ్రం, నవంబర్ 23 — మాస్టర్ తారాసింగ్ మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాడ్ ఒక సందేశం పంపారు.

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 23 — మాస్టర్ తారాసింగ్ మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ ఎం. అర్షద్ హుస్సేన్ నేడు మాస్టర్ తారాసింగ్ కుమారుడు శ్రీ రాజేందర్ సింగ్‌కు ఒక సందేశం పంపారు.

సంతాప సూచకంగా పంజాబ్ విధాన పరిషత్ వాయిదా

చండీఘర్, నవంబర్ 23 — మాస్టర్ తారాసింగ్ మృతికి పంజాబ్ విధాన పరిషత్ నిన్న సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానించింది. అకాలీ నాయకుని గౌరవార్థం శుక్రవారం వరకు పంజాబ్ విధాన పరిషత్ వాయిదాపడింది.

శ్రీ గుర్నామ్ సింగ్ ప్రస్తుతం అధికారంలోలేని, అయన ఇక కాంగ్రెసు పార్టీ నుంచిగాని, జనతా పార్టీ నుంచిగాని ఎవరినీ తన పైపుకు ప్రయత్నిస్తానంటాడని అయన అన్నారు.

మాస్టర్ తారాసింగ్ మృతదేహం

అమృతసర్‌కు కొనిరాక

అమృతసర్, నవంబర్ 23— మాస్టర్ తారాసింగ్ మృతదేహాన్ని నిన్న సాయంత్రం ఇక్కడకు తీసుకొని వచ్చారు.

మాస్టర్ తారాసింగ్ మృతదేహాన్ని పుష్పాలతో అలంకరించిన ఒక వ్యాన్‌లో వుంచి పెద్ద ఊరేగింపుతో శిక్షు మిషనరీ కాలేజీలోని అయన శాశ్వత నివాసానికి తీసుకొని వచ్చారు.

శ్రీ దేశాయ్ విదేశ పర్యటన ఉద్దేశ్యం

భారతదేశంపట్ల అవగాహనను పెంపొందించడమేనని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 23— ఇంకా పాలా సంవత్సరాలవరకు మనకు విదేశ సహాయం అవసరమైనా, ప్రజల జీవన స్థాయిని అభివృద్ధి పరచడానికి, ప్రధానంగా అంతరంగికంగా వనరులను సమీకరించాలని ఇటీవల తాను జరిపిన విదేశ పర్యటనలన్నీ నేడు లోకసభలో ఒక ప్రకటన చేస్తూ ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ సూచించారు.

జపాన్, జపాన్‌ను తాను పర్యటించడంలో కల ఉద్దేశ్యం స్నేహభావాన్ని సామరస్యాన్ని పెంపొందించడమేనని, ఋణాల నేకరణకని తాను వెళ్ళలేదని శ్రీ మురార్జీదేశాయ్ తెలిపారు.

తమ పర్యటనలో పర్యాటక భారత దేశంపై సుహృద్భావం కల్పించింది. మన ఆర్థిక సమస్యలను, అవగాహన చేసికొనడానికి అడెశాల వారు ఆసుర్తను కనబరచారని అయన సూచించారు.

శ్రీ దేశాయ్ గత ఆగస్టులో జరిపిన జపాన్ పర్యటనను, క్రితం నెల జరిపిన నేపాల్ పర్యటనను కూడా ప్రస్తావించారు.

బిల్లా పరిశ్రమల విధానాలు

దర్యాప్తుకు కమిషన్ వేయాలని రాజ్య సభలో సభ్యుల వాదన

న్యూఢిల్లీ, నవంబర్ 23— బిర్లా పరిశ్రమలలోని అక్రమాల గురించి ప్రతిపక్షపక్షాలు కొత్త ఆరోపణలు చేశారు. ఈవరకటి ప్రశ్నలలో కేంద్ర మంత్రులు కొందరు తమ బంధువులద్వారా సంబంధాన్ని కల్గిఉన్నారని ఈ వ్యవహారాల విచారణకు ఒక కమిషన్ వేయాలని రాజ్యసభలో వారు కోరారు.

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయం బిర్లా సంస్థలకు సంబంధించిన వాగ్వివాదాలతో ఉద్రిక్తంగా గడచిపోయింది.

ప్రధాని కాని, హోం మంత్రి కాని లేక ఇతర కేంద్ర మంత్రులు కాని బిర్లాసంస్థతో సంబంధాలను కలిఉన్నారన్న ఆరోపణలను పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఖండించారు.

హోం మంత్రి శ్రీ చవాన్ పోదరుని కొడుకు శ్రీ అశోక్ చవాన్ బిర్లా పరిశ్రమల ఏజన్సీని మహారాష్ట్ర ప్రాంతానికై కల్గిఉన్నాడని స్వయంత్ర సభ్యుడు శ్రీ లోకనాథ మిశ్రా చేసిన ఆరోపణ తీవ్రమైనదని ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ వర్ణించారు.

ఇది కేవలం వాణిజ్యపరమైన అవినీతి తిని రాజకీయ అవినీతి కూడనని శ్రీ మిశ్రా అన్నారు.

ఈ ఆరోపణలు జరిగినప్పుడు సభలో హోం మంత్రి లేరు. శ్రీ బిపిన్ పాల్ (అతివాద కమ్యూనిస్టు) ఆరోపణకు సభానాయకుడు జైసుఖ్‌లాల్ హాథీ సమాధానమిస్తూ తాను హోమ్ మంత్రిగా లేక క్యాబినెట్ మంత్రిగా లేనప్పుడే తన కుమారుడు బిర్లాల ఒక సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగిగా చేరాడని అయనకు నెలకు 500 రూపాయల వేతనం లభిస్తున్నదని తెలిపారు.

తన కుమారుడు బిర్లా సంస్థలో పని చేస్తున్నందున వారికి ఏమైనా అక్రమంగా సహాయం చేసినట్లు ఏ సభ్యునికైనా అనుమానం వుంటే తాను రాజీనామా ఇవ్వడానికి సిద్ధమేనని శ్రీ హాథీ తెలిపారు.

శ్రీ హాథీ ప్రకటనకు కాంగ్రెస్, ప్రతిపక్షాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ హాథీపట్ల తమకు చాలా గౌరవం కలదని శ్రీ ఏ. ఎస్. సత్రూ అన్నారు.

బిర్లా పరిశ్రమలకు సంబంధించి చేయబడిన వివిధ ఆరోపణలపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకోనదలచింది ఈ సమాధానం ముగిసేలోగా తాముతెలుసుకోగలమని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ హామీఇచ్చారు.

కాంగ్రెసు పక్షంలో శ్రీయుతులు ఎం.పి. భార్గవ, చంద్రశేఖర్, మోహన్‌ధారియా, ఎ.జి. కుల్కర్ణి ఇతర సభ్యులు రాజీనార

సహకార సంఘాల రజతోత్సవాలు

బోధన్ తాలూకాలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, నవంబరు 23 — బోధన్ తాలూకా రాయకూడు, యెరొండిగ్రామాలలో సహకార సంఘాలు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయినందుకు 12 మంది సభ్యులతో, దాసోద్దీ మూలధనంతో, ప్రారంభించిన ఈ సొసైటీలు ఇప్పుడు 46 వేల రూపాయల మూలధనంతో మంచి పనుకునిదితో సుమారు 2½ లక్షల రూపాయల వ్యాపారం చెస్తున్నాయి.

ఇటీవల రాయకూడులో జరిగిన రజతోత్సవంలో జిల్లాకలెక్టరు శ్రీ టి. ఎల్. శంకర్ పాల్గొన్నారు. ప్రారంభంనాటి 12 మంది సభ్యులకు పతకాలు ఎందారు. ఉత్సవానికి శాసనసభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఈ సొసైటీల అభివృద్ధికి తోడ్పడి, అన్నివిధాల సహాయ సహకారాలిస్తున్న బోధన్ తాలూకా సహకార విద్యుచ్ఛక్తి సంఘం శ్రీ నందిన్ శివలింగకూడా గౌరవ పతకం ఇచ్చారు.

యెర్తొండలో కూడారజతోత్సవంజరిగింది. సహకారశాఖ అధికారులు, నాయకులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ల సమావేశం

నిజామాబాద్, నవంబర్ 21— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లాశాఖ సమావేశం కామారెడ్డిలో ఇటీవల జరిగింది. జిల్లావైద్య శాఖాధికారి డా॥ ఎం. భాస్కరరావు అధ్యక్షత వహించారు. డాక్టరు ఎ. బి. ఎస్. నాయుడు, డాక్టరు సి. జలపతిరావు కొత్త క్లినికల్ రోగులగురించి వర్ణించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చీపురుపల్లి సమితి ఆధ్వర్యాన

చీపురుపల్లి, నవంబరు 22 — శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి పంచాయతీ సమితివారు పాఠశాలలను ఉత్తమపాఠశాలలుగా వెలుగులోకి పార్వతీపురంగారిని ఉత్తమోపాధ్యాయునిగా ఎన్నికచేశారు.

బహుమతి ప్రదానోత్సవం సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ కృష్ణమూర్తి రాజా అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ టి. రామారావు బహుమతులను ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శ్రీ పార్వతీశంగారికి అందజేశారు. వి. డి. ఓ. శ్రీ ఎం. తిమ్మపతిరావు, సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. ప్రతాప నాయుడు తమ పండితాలిచ్చారు. శ్రీయుతులు వి. ఎల్. నరసింగరావు పాఠశాలల ఇన్ స్పెక్టరు, కె. నారాయణ జి.ఎం. ఈశ్వరుడు., వి. ఆర్. పాత్రో, వి. మల్లికార్జునరావు ప్రసంగించారు. ప్రారంభంలో శ్రీ వి. రామయ్య ప్రార్థనచేశారు. విద్యా విస్తరణాధికారి శ్రీ వై. భాస్కరరామమూర్తి స్వాగతం పలుకగా సన్మానితులను పరిచయం చేశారు. ఉత్తమాధ్యాయునికి సూదిన పత్రాలు, ఆంధ్ర శబ్దార్థకోశం బహూకరించారు.

బహుమతులు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు: శ్రీయుతులు ఎస్. శాంతి జి. వి. ఎ. సూర్యనారాయణ, జి. వై. ఎ. సత్యేశ్వరరావు, వి. శివరాంనాయుడు, ఎల్. సూర్యారావు వి.ఆర్. పాత్రో, వి శివరామరాజు, వై. గోపాలం, ఎ. పల్లిగార్జునరావు, కె. వి. నరసయ్య, వి. ఎస్. వి. బెరాగి. జి అప్పలరాజులు, ఎం. సూర్యనారాయణ శర్మ, శ్రీమతి పి వ. జమ్మి.

సమితి అధ్యక్షునికి సన్మానం

చీపురుపల్లి, నవంబరు 22 — శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి పంచాయతి సమితి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ గణపతరాజు కృష్ణమూర్తిరాజుకు సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘంవారు, సమితిలోని ఉద్యోగులు సన్మానించారు. సమితి వైస్ ప్రెసిడెంటు శ్రీ రౌతు పైడియ్యనాయుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. అప్పలనరసింహరాజు మరణం వల్ల ఖాళీఅయిన అధ్యక్ష స్థానానికి అయిన పొందినట్లు శ్రీ కృష్ణమూర్తిరాజును ఏకగ్రీవంగా సమితి వైస్ అధ్యక్షులందరు ఎన్నుకొన్నారని, విరిహాయంలో గరిష్ఠంగా పెట్టిన తర్వాతనే సమితి పాలనకొనసాగిస్తానని కాంక్షిస్తూ శ్రీయుతులు సి. ఎల్. నరసింగరావు, వి. ఎం. పోమయాజులు, ఎం. మల్లికార్జునరావు, జి. ఎం. ఈశ్వరుడు, తదితరులు ప్రసంగించారు.

ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ వై. పార్వతీశం ఉద్యోగుల సంఘాల నాయకులు శ్రీ పోమయాజులు తమ సంఘంతరపున సన్మానపత్రాలను సమర్పించారు. తమకు జరిగిన సన్మానానికి శ్రీకృష్ణమూర్తిరాజు సముచిత రీతిన ప్రత్యుత్తరమిచ్చారు.

భద్రపతి బస్ సర్వీసు వద్దు కంపెనీవారు సింహాలానికి ఉత్తరాలు, జనానికు దుక్కు ఇనుమును ఎగుమతి చేసేందుకు న్యూఢిల్లీ వార్త.

ఏలూరులో ఆంధ్ర నాటక కళాపరిషత్తు వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి. వేదికపై శ్రీయుతులు వై. మాధవాచార్యులు, వసల సూర్యచంద్రరావు, ఎం. ఆర్. అప్పారావు ప్రభృతులను చూడవచ్చు

పోలియో వ్యాధి నివారణ మందులు

కర్నూలులో పంపకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబరు 23 — పట్టణంలోని అయిదు సంవత్సరాలలోపు గల బాలబాలికలకు "పోలియో" వ్యాధి నివారణకు సోవియట్ రష్యానుంచి వచ్చినమందులను స్థానిక లయన్స్ క్లబ్బువారు జిల్లా ఆరోగ్య శాఖాధికారుల సహకారంతో ఉచితంగా ఇస్తున్నారు.

"పోలియో" వ్యాధి నిర్మూలనకు ప్రయత్నిస్తున్నందుకు బాలబాలికల తల్లిదండ్రులు జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ కె. దామోదరం, లయన్స్‌క్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్యం గార్లను అభినందించారు.

మణిబెన్ గాంధీరాక

కర్నూలు, నవంబరు 23 — గాంధీమహాత్ముని మనుమరాలు కుమారి మణిబెన్ గాంధి కడప నుంచి కర్నూలుకు రాగానే స్థానిక ప్రముఖుల అతిథి గృహం దగ్గర జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ అవధాని దాసిక హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. నారాయణమ్మ జిల్లా విద్యాధికారులు స్వాగతం తెల్పారు. స్థానిక దాసికల హైస్కూలులో బహిరంగ సభ జరిగింది. ప్రారంభంలో శ్రీమతి కె. నారాయణమ్మ స్వాగతంతెల్పారు. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ అవధానికుమారి మణిబెన్ గాంధిని పరిచయం చేశారు.

కుమారి మణిబెన్ గాంధి గౌరవార్థం దాసికలు నృత్యాలు ప్రదర్శించారు. శ్రీమతి ఎల్. సరస్వతి వందన సమర్పణంచేశారు. శ్రీమతి కళాశాల గుజరాత్ మందిరంలో కూడా కుమారి గాంధి ఉపన్యసించారు. పట్టణ హిందీ ప్రేమీమండలి సభ్యుల సమావేశంలో కూడా ఆమె ప్రసంగించారు.

హిందీ ప్రేమీమండలి

కర్నూలు, నవంబరు 23 — పట్టణహిందీ ప్రేమీమండలి, మహావిద్యాలయ మండలి సాధారణ సమావేశం మొన్న స్థానికయువసి వసతి నెహ్రూ మెమోరియల్ హైస్కూలులో శ్రీ టి. పట్టాభిరామయ్య అధ్యక్షత జరిగింది. కార్యదర్శి శ్రీ కె. వి. శివశర్మ ప్రతిపాదించిన బడ్జెట్టును ఆమోదించారు.

శ్రీ పాలాది రామయ్యను తిరిగి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హిందీ ప్రేమీమండలి కార్యవర్గ సభ్యులు: ఉపాధ్యక్షులు: శ్రీ టి. పట్టాభిరామయ్య కార్యదర్శి: కోశాధికారి: శ్రీ కె. వి. శివశర్మ సహాయ కార్యదర్శి: శ్రీ హెచ్. హీరాలాల్ సభ్యులు: శ్రీయుతులు వి. మాధవస్వామి, కె. వి. తిప్పన్న, డి.రంగస్వామి. బైరావు రమయ్య అబ్దుల్ గనిఖాన్ వి.పల్లయ్య, జి. రామచంద్రయ్య, వి. వెంకటశర్మ, వై. నారాయణ, కె.బాలరాజు శ్రీమతి వి.రామానుజమ్మ, టి. కె. రాజమ్మ కె. జయలక్ష్మమ్మ, ఎల్. సరస్వతి.

పట్టణ హిందీ మహావిద్యాలయం కార్యవర్గ సభ్యులుగా ఈ కిందివారిని ఎన్నుకున్నారు: ఉపాధ్యక్షులు శ్రీ భీమిశెట్టివెంకటామయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. వి. శివశర్మ. సహాయ కార్యదర్శి: శ్రీ ఆర్. వి. శేషాద్రి, ఉపకార్యదర్శి: శ్రీ ఎ ఎస్. ఆర్. జ్ఞానముందరం సభ్యులు శ్రీయుతులు సి. ఎం. పుల్లయ్య వర్మ, ఎ. వేణుగోపాలరావు పలాంనాథ్, ఇందిరాదేవి, జాలూరు శేషఫణి.

దక్షిణ హిందీ ప్రచార సభకు ప్రతినిధులుగా ఈ కిందివారు ఎన్నికయ్యారు: శ్రీయుతులు భీమిశెట్టి వెంకటామయ్య, టి మాధవదేవరావు, కె. వి తిప్పన్న, వి మాధవస్వామి డి కృష్ణమూర్తి శ్రీమతి వి.వసుంధరాదేవి

పట్టణంలో ప్రత్యేకంగా తమను నిర్వాణ కేంద్ర స్థల నిర్ణయానికి ఈ కిందివారిని ప్రత్యేకంగా సంఘం సభ్యులుగా నియమించారు: శ్రీయుతులు భీమిశెట్టి వెంకటామయ్య, డి. రంగస్వామి, వి, మాధవస్వామి శ్రీమతి టి.కె. రాజమ్మ.

అక్కౌంటు టెస్టు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 23 — 1967 ఆగస్టులో అంధ్రప్రదేశ్ ఎకౌంట్స్ పరీక్షలు వ్రాసినవారు చెకండరీ, ట్రైనింగు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులకు నిర్వహించిన అక్కౌంటు టెస్టులో ఈ దిగువ రిజిష్టరు నెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

ఓకే సిటింగులో

2 5 6 10 13 21 24 25 26 33 37 48 49 52 55 65 73 85 91 98 99 102 03 10 20 22 23 24 37 48 53 60 63 78 84 95 98 99 200 01 02 03 07 09 16 20 30 32 35 44 46 52 60 61 72 93 303 18 27 35 39 48 50 57 69.

వివిధ సిటింగులు (కంపార్టుమెంటల్)

4 7 27 38 59 74 76 78 83 89 92 100 11 26 32 40 43 46 47 57 64 74 76 15 55 68 81 82 304 05 06 09 32 36 65.

పేపర్ i లో మాత్రమే: 1 12 15 50 58 63 66 67 68 71 80 86 87 127 28 34 35 42 55 59 61 67 96 97 205 08 13 21 29 37 41 43 45 53 56 87 319 30 40 53

పేపర్ ii లో మాత్రమే: 17 18 19 20 28 39 53 56 69 75 81 96 119 21 25 49 52 91 92 93 94 212 17 19 48 49 54 56 57 62 63 65 73 75 77 99 302 03 10 13 15 20 23 26 28 37 45 47 51 66

ఈ దిగువ రిజిష్టరు నెంబర్లుగల అభ్యర్థుల పరీక్ష ఫలితాలు నిలిపివేశారు: 136 223 70 71 374

తరువాత పరీక్ష 1968 ఫిబ్రవరిలో నిర్వహించడం జరుగుతుంది ఫీ లేకుండా డిసెంబర్ 23 వ తేదీ వరకును ఒక రూపాయి పెనాల్టీ ఫీజుతో డిసెంబర్ 30 వ తేదీ వరకును ఫీజును చెల్లించవచ్చును. దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఎగ్జామినేషన్ కమిషనరు, హైదరాబాదుకు 1968 జనవరి నెల తేదీకి ముందుగా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా చేరునట్లుగా పంపవలెను. నిర్ణయించిన తేదీ తరువాత చేరు దరఖాస్తులు ఎలిమినేట్ చేయబడును.

వివాహమహోత్సవం

భీమవరం, నవంబరు 23 — ప్రముఖ దేశభక్తులు, సాహిత్య వేత్త స్థానిక కిరాణా మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చెరుకువాడ వి. ఎల్. సుబ్బారావు తమ ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి మాణిక్యాంబను గుంటూరుకు చెందిన శ్రీ అట్లూరి వీరరాఘవులావు కుమారుడు చిరంజీవి కోటేశ్వరరావుకు ఇచ్చి 15వ తేదీ ఉదయం పస్పాళ్ళ దేవులో వైభవంగా వివాహం జరిపారు. పురప్రముఖులు, వర్తకులు, డాక్టర్లు, లాయర్లు అనేకమంది హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మైసూరు గవర్నర్ శ్రీ పాతక్ నవంబర్ 22 వ తేదీన మాట్లాడుతూ ఆటోమేషన్‌ను, కంప్యూటర్లను ప్రవేశపెట్టే విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని హెచ్చరించినట్లు బెంగుళూరు వార్త.

విపణివీధి

విజయవాడ, నవంబరు 23—

బులియన్ మార్కెట్

పెండి 1 కిలోగ్రాము	545.00
" 10 గ్రాములు	5.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	490.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	450.00

ధాన్యం

అక్కుబళ్ళు	81.18
నెంబర్లు	87.13

బియ్యం

అక్కుబళ్ళు	66.50
నెంబర్లు	78.02

అపరాలు

కందులు	170.00
మినుములు	155.00
పెసలు	180.00
శనగలు	220.00
వేరుశనగకాయలు	95.65
వేరుశనగ పప్పు	143.75
వేరుశనగ నూనె	317.60

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, నవంబర్ 23—

వేరుశనగ నూనె	313.00
వేరుశనగ పిండి	38.00
వేరుశనగపప్పు	121.00
అముదపు నూనె	290.00

హైదరాబాద్ ధరపరలు

హైదరాబాద్, నవంబర్ 23— శ్రీ కె. జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద వేట ధరపరలు ఈ విధంగా వున్నాయి, లోన్ నెం. (43989)

[ధరలు 100 కె. జి. లకు]

నువ్వు	250.00	309.00
కందులు	170.00	175.00
ఎర్ర కందులు (తిన్నవి)	145 00	160.00
పెసలు	135.00	—
మినుములు	141.00	151.00
శనగలు	205.00	215.00
ఉలవలు	68.00	70.00
ఎత్తి గింజలు	56.00	60.00
మంచి నూనె 10 కి. గ్రా)	91.00	—
పెద్ద ఎండిచిన్న	240 00	244.00
చిన్న ఎండిచిన్న	220.00	230.00
మినపపప్పు	190.00	192.00
పెసరపప్పు	175.00	180.00
నిరిశనగపప్పు	240.00	245.00
ఇలాతికాయ (కొత్తది)	102.00	112.00
రవియాల	120.00	150.00
మిర్చి	110.00	135.00
పంచదార	355.00	400.00
తల్లిగడ్డలు	30.00	37.00
గోధుమలు	165.00	[illegible]
కుసుమలు	85.00	[illegible]
నువ్వులు	165.00	210.00
ఎర్ర గోధుమలు	—	—
మక్క గోధుమలు	—	—
ఇలాతి ఎలకులు చిన్నవి	125.00	[illegible]
ఇలాతి ఎలకులు పెద్దవి	1 0.00	[illegible]
ఆముదాలు	135.00	140.00
పొద్దులు	58.00	60.00
శనగపప్పు	66 50	67.00
పెల్లం	175 00	195.00

సవరణ

8—11—1967 వ తేదీన ప్రజలకు జారీచేసిన నోటీసుకు ఈ దిగువ సవరణ చేయడమైనది.

ఐటం నెం. 3

1)	హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ నిర్మాణానికి	రు. 1,50,000/-
2)	కొత్త లెట్రిన్‌లు (ప్రకోష్ఠ) నిర్మాణానికై	రు. 41,800/-
3)	ప్రముఖులవున్న లెట్రిన్‌ల మరమ్మత్తుకు మరియు వాటిని మురికికాలువలిగా మార్చడానికి	రు. 31 350/-
4)	నైట్ సాయిల్ టాంకుల కొనుగోలుకు 10 నెంబర్లు)	రు. 70 000/-
5)	అముదు ట్రాక్టర్లు, బ్రుయిల్లు కొనుగోలుకు	రు. 1,06,850/-
		రు. 4,00 000/-

మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ.
తేది 15.11.1967

(సం) కె. మాధవరావు,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు.
విజయవాడ మునిసిపాలిటీ.
విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ కింది వాటిని సప్లయి చేయడానికై అసిస్టెంటు పర్చేజ్ ఆఫీసరు (జనరల్), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్-20 కు 20.12.67 వ తేదీ 14.30 గంటలకు ముందుగాని లేదా ఆ రోజునగాని చేరునట్లుగా సీల్డు టెండర్లను పంపవలసిందిగా కోరబడుతున్నది. వాటిని అదేరోజు 15.00 గంటలకు తెరుస్తారు. టెండర్లు తెరచే సమయంలో టెండరుదార్లుగాని లేదా వారి ప్రతినిధులు హాజరవవచ్చును.

1) ఆర్. టి. సి. డిపాల్సు ప్రకారం (బస్సు బాడీలకు) విండోపాన్‌లు మరియు పట్టర్లు (100 వాహనాలకు కావలసినవి)
2) 825 × 20 సైజ్ టైర్లు రీట్రెడింగు మరియు రీకాసింగు విజయవాడ వద్ద పొరకుతాయి.
3) (ఎ) లామినేటెడ్ గ్లాస్ షీట్లు మామూలు 60" × 36" × ¼".
(బి) లామినేటెడ్ గ్లాస్ షీట్లు వేప్రీ 60" × 36" × ¼".

పై పెండరు ఫారంలో కావలసిన పూర్తి వివరాలు జతపరచి వుంటాయి. ఖాళీ పెండరు ఫారాలను మా అసిస్టెంటు పర్చేజ్ ఆఫీసరు (జనరల్), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్ నుంచి ప్రతి అయిటంకు రు 5/- లను నగదుగాని లేదా మనిఆర్డరుద్వారాగాని చెల్లించి 20.11.67 నుంచి పొందవచ్చును. పై నిబంధనలు తేదీన పెండర్లు తెరవబడతాయి.

జనరల్ మేనేజరు.

మద్రాసులో పందమందిమితవాద కమ్యూనిస్టులఅరెస్టు

నిషేధపుటుత్తర్వులు ధిక్కరించిన ఫలితంగా

మద్రాసు నవంబరు 23— పశ్చిమ బెంగాలీలో యునైటెడ్ ప్రంటు మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసినందుకు నిరసనగా సోమవారంనాడు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందర ప్రదర్శన జరపడానికి యత్నించిన వందమంది మితవాద కమ్యూనిస్టులను నేటి ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. అగ్రనాయకులను శ్రీ ఎమ్. కల్యాణసుందరం, శ్రీ ఎస్ కె. అయ్యంగార్లను కూడా అరెస్టు చేశారు.

నిషేధపు ఉత్తర్వులను ధిక్కరించిన ఫలితంగా వీరిని అరెస్టుచేసినట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. పి. అరుల్ తెలిపారు.

మితవాద కమ్యూనిస్టులు అరెస్టులు మిసహా నగరంలో ఇంకేవరు కెటి అవాంఛనీయ సంఘటనలు జరిగిలేదు.

కరూర్నాలు జిల్లా జన సంబంధశాఖ

అది పనిచేస్తున్న తీరు

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,

కరూలు, నవంబరు 23— జిల్లా జన సంబంధ శాఖ కార్యాలయం ఇక్కడ పేరుకు వున్నదికాని వత్తికా ప్రతినిధులకుగాని, ప్రజలకుగాని సక్రమమైన సమాచారం సకాలంలో రావడంలేదు. జిల్లా కార్యాలయంలో కనీసం గుమస్తాగాని అటెండరుగాని లేనందున ప్రజలకు ఎలాంటి సమాచారం తెలియడంలేదు. జిల్లా అధికారి జిల్లాపర్యటనలో వున్నప్పుడు అక్కాయలయంలో వాచ్‌మెన్ పనామరెవ్వరు వుండరు. బోర్డు మాత్రం కొట్టివంగా వుండుంది.

రాష్ట్రజనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండ లక్ష్మణ్‌బాపూజి ఈ శాఖలో ఏవో కొన్ని గొప్ప మార్పులు తెస్తున్నట్లు చెబుతున్నారు. కాని కార్యాలయాలలో వున్నది లేకపోతే ఏ కార్యక్రమాలు సక్రమంగా అమలుజరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు

జిల్లా కేంద్రంలో వుండే వత్తికా ప్రతినిధులు జిల్లాలో మంత్రులు పర్యటించేప్పుడుగాని జిల్లాలోని వివిధ పంచాయతీ సమితులు అభివృద్ధి పథకాలను పరిశీలించడానికిగాని తగు సౌకర్యాలను కల్పించడంలేదు. జిల్లా అధికారులు ముఖ్యమైన వార్తలను జిల్లా జనసంబంధ శాఖాధికారికి తెలిపినప్పుడు కనీసం టైపుచేసి అవి వారలకు వత్తికాప్రతినిధులకు అందజేయవలసిందని అక్కడ ఒక గుమస్తా కూడా లేకపోవడం వలన వార్తలు ఆలస్యంగా అందుతున్నాయి.

జనసంబంధశాఖ కేవలం మంత్రుల ప్రారంభోత్సవాల ఫొటోలనుమాత్రమే తీయడం ప్రక్క జిల్లాలలో అతి ముఖ్యమైన సభలేశాలు అభివృద్ధి కార్యక్రమాలను ఎవరంధఫోటోలు తీయడం సముచితమని అభిప్రాయపడుతున్నారు.

కర్నూలు జిల్లాకు ఇతర రాష్ట్రాలనుంచి మాత్రికులు చాలామంది వస్తూ వుంటారు. వారి ఈ జిల్లాలో ప్రముఖ్యమైనవి తెలుసుకోవాలంటే సమాచార పుస్తకాలు లభించడంలేదు. రాష్ట్ర జనసంబంధశాఖను కేవలం రాజధానిలో మాత్రమే అభివృద్ధి చేయకుండా జిల్లా కార్యాలయంలో కూడా తగు ఏర్పాట్లు చేయవలసి వున్నది.

క్షామ ప్రాంతంగా బొబ్బిలి తాలూకా

ప్రకటనకై మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

బొబ్బిలి, నవంబరు 23— వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి, పాడై పోయి, దుర్భిక్షానికి గురయిన శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించి, ప్రజలకు అందుబాటులో చౌక ధరల్లో దిగుమతి చేయవలసిన ఆహార ధాన్యాన్ని అభ్యర్థిస్తూ మొన్న ఇక్కడ జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశ తీర్మానం ప్రభుత్వానికి పంపించారు.

సమావేశానికి చైర్మన్ శ్రీ ఆరిగంగయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. ఎర్రనాథరావు కార్యక్రమాన్ని వివరించారు.

ప్రభుత్వం తక్షణమే ఈ తాలూకాను అయిదు లక్షల రూపాయల సహాయక నిధిని మంజూరు చేయవలసిన, పన్నులను రద్దు చేయాలని శ్రీకాకుళం, విశాఖ తూర్పు గోదావరి జిల్లాలను ఒకే ఆహార మండలంగా ఏర్పాటు చేయవలసిన ఈ కౌన్సిల్‌వారు సూచించారు.

సాలూరు, పార్వతీపురం తాలూకాల పరిస్థితి

రావివలస, నవంబరు 23— శ్రీకాకుళం జిల్లా సాలూరు, పార్వతీపురం తాలూకాలలో తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడినదని, ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలను ప్రారంభించి ఆదుకోవలసిన, మంత్రివర్యులు చర్య తీసుకోవలసిన, దీనిని కరవు ప్రాంతంగా ప్రకటించవలసిన శాసన సభ్యులు శ్రీ ఎం. వెంకటరామి నాయుడు నేడొక పత్రికా ప్రకటన చేస్తూ అభ్యర్థించారు.

మార్కాపురం ప్రాంతం

మార్కాపురం, నవంబరు 23 — కర్నూలు జిల్లా మార్కాపురం ప్రాంతం పరిస్థితిని గురించి శాసన సభ్యులు శ్రీ దువ్వి డి వెంగయ్య ఈ క్రిందివిధంగా తెలియజేశారు:

"ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం వర్షాభావం వల్ల మాగాణి, మెట్ట పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, కంభం, మార్కాపురం వంటి చెరువుల కిందుబోగ మిగతా ప్రాంతంలో నాలుగణాల పంట కూడ లేదు. ప్రజలకు తిండిగింజలు, పశువులకు గడ్డి కడవయ్యాయి. ముఖ్యంగా బ్రజలాంధి. యూరవరం యిరుపూరు, దేవరాజుగుడు, జమ్మనపల్లె, గొట్టిపడియ, అర్తవీడు, వెలగలపాయి, సలకలపాడు, టిబిసిపల్లి తదితర ప్రాంతాల గ్రామాలలో ఎక్కడికి అందోళనకరంగా ఉన్నది. వెంటనే కలెక్టరు స్థానిక ప్రజా ప్రతినిధులతో పర్యటించి వాస్తవ పరిస్థితిని గుర్తించి, ఈ గ్రామాల నన్నింటిని కరవు ప్రాంతంగా నిర్ణయించి, తక్షణం కరవు ఎనుల ప్రారంభించి, చౌక డిపోలు ఏర్పాటు చేయ వలసినదిగా కోరుతున్నాను."

నరసంపేట తాలూకా

నరసంపేట, నవంబరు 22— వరంగల్ జిల్లా నరసంపేట తాలూకాలో ఈ సంవత్సరం వర్షాభావంవల్ల మొత్తం పరిస్థితులు ఎండిపోయాయి. రాబోయేది కూడా పూర్తి కాలేదు. రైతాంగం ఆందోళన చెందుతున్నారని మొన్న ఇక్కడ తాలూకా సమితి ఇచ్చినతీర్మాల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. అయిలయ్య వివరించారు.

ముఖ్యంగా కోయ ప్రాంతంలోని 72 గ్రామాలలోని పరిస్థితులు ఎండిపోయాయని, ఇప్పటికే నీటి కొరత ఏర్పడినదని అయన వివరించారు.

కరీంనగరంలో ఆటల పోటీలు

కరీంనగరం, నవంబర్ 23 — ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ నల్గొండజిల్లా ఆటల పోటీలను కరీంనగరంలో నిర్వహించాలని నిశ్చయించింది. ఈ జిల్లాలో కరీంనగరం, వరంగల్లు, నల్గొండ, ఖమ్మం జిల్లాలు వున్నవి.

ఈ సందర్భంలో కరీంనగరం జిల్లా కలెక్టరు ఎల్. మాలకొండయ్య అధ్యక్షతన జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశము 1967-68 వ సంవత్సరం ఈ జిల్లా పోటీలను డిసెంబరు 14 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించాలని నిశ్చయించింది.

ఆటల పోటీలను నిర్వహించే తేదీలను గురించి ఈ జిల్లాలోగల అన్ని జిల్లాలకు తెలియచేయడం జరుగుతుంది. ఎంట్రీలు చేరడానికి ఆఖరిరోజు డిసెంబరు తొమ్మిదవ తేదీ.

కుష్ఠురోగ నివారణ ఆసుపత్రిభవనాలు

సాలూరు, కురపాం గ్రామాలలో శంకుస్థాపనాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, నవంబరు 23— ఈ జిల్లాలోని సాలూరు, కురపాం గ్రామాలలో కుష్ఠు రోగ నివారణకు శస్త్రచికిత్సాలయం వైద్యాలయాలనిర్మాణానికు ఇటీవల లండన్ మిషనరీ సంస్థ ఇచ్చిన న్యూబెయ్‌రీఫాస్ శంకుస్థాపన చేశారు.

సాలూరులో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ దక్షవరి అధ్యక్షత వహించారు. జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఎం. రామమన్నారావు మాట్లాడుతూ జిల్లాలో భయంకరమైన కుష్ఠు రోగం ఎక్కువగా వున్నదని గ్రామపంచాయతీల కార్యక్రమంలో తగు జాగ్రత్తలు, శ్రద్ధతీసుకుంటే ఈ రోగాన్ని చాలావరకు అదుపులో పెట్టవచ్చునని చెప్పారు.

అగ్నేయాసియా లెప్రసీ కంట్రోల్ అధ్యక్షుడైన జేమ్స్ కార్యదర్శి శ్రీ వి. వి. దాసు మాట్లాడుతూ ఈ రోగంలో అంగవైకల్యం కలిగిన భాగాలకు శస్త్రచికిత్సచేసి రోగనివారణ చేయడంలో విదేశాలలో చాలా పరిశోధనలు జరిగాయని. ఇంకా జరుగుతున్నాయని వివరించారు.

కురపాంలో రాజా శ్రీ దేవు హాస్పటల్ నిర్మించిన నివాస గృహాలకు శంకుస్థాపన చేశారు. సభకు శ్రీ ఎం. రామమన్నారావు అధ్యక్షత వహించారు.

సాలూరు డాక్టరు శ్రీ ఆర్. హెచ్. తంగరాజు కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించారు.

బాలభటుల స్వర్ణోత్సవం

నిజామాబాద్, నవంబర్ 23— బాలభటుల స్వర్ణోత్సవ వారోత్సవాన్ని ఇటీవల ఇక్కడి జరిపారు. ఆఖరి రోజున జరిగిన కార్యక్రమానికి జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. పి. ఎస్. ఎడిషనల్ అధ్యక్షత వహించారు. శ్రీమన్ మోహన్‌రాజ్ స్వాగతం చెప్పగా, శ్రీ టి. వి. రంగారావు నివేదికను చదివారు. శ్రీమతి శంకుతలసావిత్రిన్ బహుమతులను పంచారు.

ఆకాశవాణి

శనివారం, నవంబర్ 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి, 6.50 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశ్రీ, 7.30 పాలవెల్లి, 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 వాద్యబృందం. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.00 తరుణభారతి. 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 జాతీయ గేయం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్యబృందం, 6.25 ప్రకటనలు, 6.30 వంటసీమలు. 7.00 తెలుగులో వ

అరబ్ భూభాగాలనుంచి ఇజ్రాయెల్ సైన్యాల ఉపసంహరణ

భద్రతా సంఘంలో బ్రిటన్ తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం

శాంతిస్థాపన కృషికై ఉథాంట్ ప్రత్యేక ప్రతినిధిని పంపాలని సూచన

న్యూయార్క్, నవంబర్ 23—

ఇజ్రాయెల్ సైన్యాలు తాము అక్రమించిన అరబ్ భూభాగాలను ఖాళీచేయాలని, అరబ్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం శత్రుత్వ చర్యలను మానాలని భద్రతాసంఘం నిన్న కోరింది.

వర్తమాన ఆసియాలో స్థిరమైన శాంతిని నెల్కొల్పుటకై ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాల మధ్య ఒప్పందాన్ని కుదర్చడానికి తోడ్పడే విధిత్రయ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రత్యేక ప్రతినిధిని పంపాలని ఈ తీర్మానం కోరుతున్నది.

బ్రిటన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఓటింగుకు పెట్టడానికి ముందు అరబ్ దేశాలు ఇండియా, సోవియెట్ యూనియన్ ప్రతినిధి వర్గాలతో సంప్రతింపులు జరిపాయి.

భారత ప్రతినిధి శ్రీ జి పార్థసారథి భద్రతాసంఘంలో బ్రిటన్ తీర్మానాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ తీర్మానాన్ని అమలుపరించి ఇజ్రాయెల్ ఇటీవల యుద్ధంలో ఆక్రమించుకొన్న ప్రాంతాలు, గాజా, జూరుశలెమ్ నగరాలు, గోలన్ పీఠభూమి ప్రాంతాలు ఖాళీచేయాలని అయన సూచించారు.

ఇజ్రాయెల్ అరబ్ దేశాలమధ్య అవసరమైతే వరసగా సద్దుబాటుకు అవకాశం కలదని, అయితే తిరిగి పోరాటాన్ని ప్రారంభించడానికి అనుకూలమైన విధంగా ఇజ్రాయెల్ ఏ భూభాగాలు తమ ఆక్రమణలో ఉంచుకొనడానికి వీలులేని భారత ప్రతినిధి నూరిందారు. మాలి, సైబీరియాలు కూడా ఈ వాదనను సమర్థించుతున్నాయన్నారు.

బ్రిటన్ తీర్మానం ఆమోదానికి అవసరమైన తొమ్మిది ఓటు మెజారిటి దాటికి వున్నప్పటికి, ఈ వివాదం ఎడిస్కూరాలకై ఒప్పందాన్ని రూపొందించే కృషిలో భాగంగా సమితి ప్రధానకార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిని పశ్చిమ ఆసియా యూరోపు ఎంపి విషయంలో ఇండియా, సోవియెట్ యూనియన్ పట్లు అవసరమయ్యాయి. ఈ తీర్మానాన్ని ఈ దేశాలు కూడా బలపరచడం వల్ల ఏకగ్రీవ ఆమోదం సంభవమైంది.

బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కారాడన్ తమదేశ తీర్మానమని తెలిపారు. అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ కూడా ఈ వివాదంపై తమ ప్రభుత్వ వైఖరాన్ని స్పష్టం చేశారు.

జనరల్ గ్రీవాస్‌కు పదవీభ్రష్టత

నికోసియా, నవంబర్ 23— సైప్రస్‌లో గ్రీకు దళాల సర్వ సైన్యాధిపతి పదవి నుంచి జనరల్ జార్జి గ్రీవాస్‌ను తొలగించినట్లు స్పష్టంగా తెలియవచ్చింది.

జనరల్ గ్రీవాస్ స్థానే సైప్రస్ నేషనల్ గార్డు కమాండర్ మేజర్ జనరల్ సోటో నికోలు నియమించినట్లు తెలుస్తున్నది.

మాస్కోలో గల నల్గురు అమెరికా నావికులు

సమావేశానికి అమెరికా దౌత్యవర్గాల ప్రయత్నం

మాస్కో, నవంబర్ 23— రష్యాలోని యుద్ధానికి అక్షేపణగా తమ నౌకదళానికి ఇక్కడికి వచ్చిన అమెరికా నావికులను కలవడానికి విషయంపై వాషింగ్టన్ అధికారుల కొరకు ఇక్కడి అమెరికా దౌత్య కార్యాలయంవారు ఎదురుచూస్తున్నారు.

ఇక్కడికి వచ్చిన అమెరికన్ నావికులు నల్గురు విశ్రాంతి తీసుకొంటున్నారని తెలుస్తున్నది. అయితేవారు ఎక్కడవున్నది రహస్యంగా వుంచుతున్నారు. వారిని యూరోపియన్ దేశం ఎక్కడకు కలుసుకొనడానికి అనుమతి ఇవ్వబడలేదు.

సైప్రస్‌నుంచి గ్రీకు సేనల ఉపసంహరణ సమస్య

ఏథెన్స్‌చే అంకారా అభ్యర్థన త్రోసివేత

అంకారా, నవంబర్ 23— సైప్రస్ నుంచి గ్రీకు తన సైన్యాన్ని ఉపసంహరించుకోవాలనే టర్కీ కోర్కెను త్రోసిపుచ్చుతూ గ్రీకు ఒక వృత్తం పంపినట్టు ఒకప్రక్క వార్తలు అందుతుండగా టర్కీ సంప్రతిపక్షం గత రాత్రి అకస్మాత్తుగా సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

దౌత్యవర్గాలనుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి గ్రీకు సైన్యంతోపాటు సైప్రస్ సమస్యను గురించి పూర్తిగా తర్కించాలని అంకారా అభిప్రాయంతో తెలియజేయబడినట్టు తెలుస్తున్నది.

మధ్యాహ్నం 3:30 లోపల అకాశవాణి కేంద్రాలు ఎడిపిడిగా కార్యక్రమాలు ప్రసారం చేయడానికై మార్పులను చేయడానికి నిర్ణయించినట్లు సమాచారమంత్రి శ్రీ కె. శేషా 21వ తేదీన రాజ్యసభలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికాపై వాణిజ్య ఆంక్షలు

సమితి ప్రత్యేక రాజకీయ కమిటీ అభ్యర్థన

న్యూయార్క్, నవంబర్ 23— అభ్యర్థ సమితి ప్రత్యేక రాజకీయ కమిటీ, దక్షిణాఫ్రికా జాతి వివక్షత విధానాన్ని అంతమొందించడానికి ప్రపంచ రాష్ట్రాలన్నీ దానితో వ్యాపారాన్ని మానివేయాలని కోరింది.

సమితి ప్రత్యేక రాజకీయ కమిటీలో 123 దేశాలున్నాయి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేతజాతివారిని, శ్వేతేతరులను వేరు చేసి వివక్షతను పెంపొందించుకున్నందున దాని విధానాన్ని అంతమొందించడానికి అన్ని దేశాలు ఆర్థిక ఆంక్షలను విధించడమే అనుసరణీయమైన మార్గమని ఈ కమిటీ భద్రతా సంఘాన్ని అభ్యర్థించింది.

ప్రెసిడెంట్ నాసర్ రాజీనామా చేయరుట

కయిరో, నవంబర్ 23— గురువారం నాడు నేషనల్ అసెంబ్లీలో ప్రెసిడెంట్ నాసర్ తన పదవికి రాజీనామా చేయగలరని అరబ్ దేశాల రాజధానులలో వ్యాప్తిలో వున్న వదంతులు హాస్యాస్పదమయినవని అధికారవర్గాలవారు నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

అయన అధికారం నుంచి వైదొలగితే అరాజకం, బహుశా అంతర్యుద్ధం తప్పవని కయిరోలో ఆందోళన వ్యక్తం చేయబడుతున్నది.

ఈజిప్టులో ప్రజాస్వామ్య వ్యవస్థను పాడుకొల్పే విషయమై శ్రీ నాసర్ ఎటివల రాష్ట్రంగ నిపుణులతో సంప్రతింపులు జరిపారు.

దేశంలో ఇతోధిక ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాలు లభించే నూతన రాజకీయ వ్యవస్థ విషయమై ప్రెసిడెంట్ నాసర్ గురువారంనాడు ఒక ప్రకటన చేయగలరని కయిరోలో భావించబడుతున్నది.

శ్రీ కె. రఘురామయ్య

న్యూఢిల్లీ, నవంబర్ 23— కేంద్ర పెట్రోలియం, రసాయనాలు, పారిశ్రామిక వికాసపు పేపు మంత్రి శ్రీ కె. రఘురామయ్య 27వ తేదీ సాయంత్రం 2.55 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

28వ తేదీ సాయంత్రం నాడాగుస్నరకు హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి 6.35 గంటలకు ఇక్కడకు తిరిగివస్తారు.

క్రీడాభిరామం

నేషనల్ బ్రిడ్జి ఛాంపియన్ షిప్స్

రూయా గోల్డ్ ట్రోఫి బెంగాల్ కైవసం

గుంటూరు, నవంబర్ 23—

ఇక్కడ నిన్న సాయంత్రంతో ముగిసిన తొమ్మిదవ నేషనల్ బ్రిడ్జి ఛాంపియన్‌షిప్స్‌లో గెలుపొందిన బెంగాల్ జట్టు రూయా గోల్డ్ ట్రోఫిని తిరిగి మూడవసారి కూడా కైవసం చేసుకున్నది.

బాలుర సూపర్‌లీగ్ ఈ పోటీలలో కుమారి "ఎ" గెలుపొందడం జరిగింది.

ఈ ట్రోఫీ కుమారి రెండవ సంవత్సరం కూడా గెలుచుకున్నారు. డాక్టర్ టి. జేజాలా బాయరశ్యాపపార్లగొన్నబొంబాయి జట్టు తృతీయ స్థానం గెలుచుకొనగా, బొంబాయి క్రికెట్ క్లబ్ తృతీయ స్థానాన్ని గెలుచుకున్నది.

ఆస్ట్రేలియా, ఇండియాల క్రికెట్ మ్యాచ్ డ్రా

పెర్త్, నవంబర్ 23— ఇండియా, ఆస్ట్రేలియా జట్టుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన తొలి క్రికెట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

స్కోర్లు: ఇండియా: వాడేకరు వికెట్లకు 250 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా: ఆలమటు 8 వికెట్లకు 186 పరుగులు.

ఆటలో వాడేకర్, ఓపెనర్ అజిత్ ఆలీలు అత్యద్భుతంగా బ్యాటింగ్ చేసి ఆటను మూడవ రోజుకు పదిన్నర రెండు వేల ప్రేక్షకుల సమక్షంలో నుంచారు.

లంచ్ విరామ సమయానికి ఇండియా జట్టు ఎటి నష్టానికి 158 పరుగులను స్కోరు చేసింది. వాడేకర్ అవుట్ కాకుండా 66 పరుగులు సాధించాడు. అజిత్ ఆలీ 69 పరుగులు చేశాడు.

అజిత్ ఆలీ, వసీ దేశాయ్ ఇద్దరూ కలసి ఇండియా జట్టుకు 50 పరుగులు సాధించి పెట్టారు. వాటిలో 28 పరుగులను అజిత్ ఆలీ చేశారు.

కృష్ణాజిల్లాలో క్రీడోత్సవాలు

మునిసిపల్, బ్లాకు స్థాయిలలో నిర్వహణ

విజయవాడ, నవంబర్ 23— కృష్ణా జిల్లా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ నుంచి మునిసిపల్ స్టేడియంలో ఆటల పోటీలు నిర్వహించబడుతున్నాయి.

మునిసిపల్ కార్యదర్శి శ్రీ మూలపర్వాపు ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

వారికల ఆటల పోటీలు నివసి ఆటలయ్యు వారికోసమే పాఠశాలలో నిర్వహించబడినవి.

ఫలితాలు:

త్రో బాల్— విన్నర్సు: నివసి ఆటలయ్యు గవర్నర్స్ హైస్కూలు. రన్నరప్: మాంటిస్సోరి (పర్యవేక్షణ స్కూలు.

రింగ్ టెన్నిస్: విన్నర్సు: నివసి ఆటలయ్యు గవర్నర్స్ హైస్కూల్ రన్నర్సు: రన్నర్సు: ఎ. కె. టి. పి. ఎం. హైస్కూలు. శ్రీమతి కొరి బాయమ్మ రిఫరీగా వ్యవహరించారు.

పురుషుల బాల్‌బాల్: విన్నర్సు: పట్టణ శిక్షణ, రన్నర్సు: మహిళా శిక్షణలు (ప్రత్యేక అసోసియేషన్.

టేబిల్ టెన్నిస్: విన్నర్సు: ఆంధ్ర లయోలా కాలేజి.

బాయిస్ బాల్‌బాల్: విన్నర్సు: మహిళా శిక్షణలు (ప్రత్యేక అసోసియేషన్. రన్నర్ అప్: కె. కె. టి. పి. ఎం. హైస్కూలు.

బోయిస్ కబడ్డీ: విన్నర్సు: మహిళా శిక్షణలు (ప్రత్యేక అసోసియేషన్. రన్నర్సు: ఎ. కె. టి. పి. ఎం. హైస్కూలు.

శ్రీ ఎం. వి. మల్లయ్య, శ్రీ ఒగ్గు పరసింహారావు మునిసిపల్ స్థాయిలో ఆటల పోటీలను నిర్వహించారు.

బ్లాక్ స్థాయిలో పోటీలు

విజయవాడ పట్టణ తహశీల్దార్ శ్రీ పి. వి. రావు బ్లాక్ స్థాయిలో నిర్వహించబడే పోటీలకు ఈ నెల 21వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

పోటీల ఫలితాలు

వేడ్ మెంటన్ మెన్: విన్నర్సు: నందిగామ బ్లాక్, రన్నర్ అప్: చిల్లకల్లు బ్లాక్.

కబడ్డీ: విన్నర్సు: నందిగామ బ్లాక్ రన్నర్ అప్: కంచికచర్ల బ్లాక్.

వాలీబాల్: విన్నర్సు: నందిగామ బ్లాక్. రన్నర్ అప్: కంకిపాడు బ్లాక్.

వాడ్ మెంటన్ బాయిస్: విన్నర్సు: చిల్లకల్లు బ్లాక్. రన్నర్ అప్: నందిగామ బ్లాక్.

కబడ్డీ బాయిస్: విన్నర్సు: కంకిపాడు బ్లాక్, రన్నర్ అప్: చిల్లకల్లు బ్లాక్.

శ్రీ టి. మన్నారాజు పోటీలను నిర్వహించారు.

హైదరాబాద్ బ్లూస్‌పై పజీర్ సుల్తాన్ కోల్ట్స్ విజయం

మొయినుద్దౌలా క్రికెట్ ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 23— ఇక్కడ నిన్న జరిగిన మొయినుద్దౌలా గోల్డ్‌కప్ టోర్నమెంట్‌లో పజీర్ సుల్తాన్ కోల్ట్స్ జట్టు, హైదరాబాద్ బ్లూస్‌ను ఓడించింది.

ఆట ముగియడానికి ఇంకా 15 నిమిషాలు మిగిలి వుండగా పజీర్ సుల్తాన్ కోల్ట్స్ అదనపు పరుగులతో గెలుపొందింది.

కోల్ట్స్ జట్టు నిన్న 255 నిమిషాలలో 222 పరుగులను చేయడం జరిగింది. బ్లూస్ జట్టు నిన్న 260 పరుగులకే ఆలౌట్ అయింది.

స్కోరు వివరాలు: పజీర్ సుల్తాన్ కోల్ట్స్ (రెండవ ఇన్నింగ్స్): ఎ. ఎ. అసీస్ 53, ఇందర్ రాజ్ 8, వంకటరెడ్డి 43, అందర్ రామ్ 60, అజిత్ జాయిసుల ఔట్ 13, ఎస్. ఎం. హైదర్ 8 క్యాచ్ నాటౌట్ 17. ఎక్స్‌ట్రాలు 33, మొత్తం (నాలుగు వికెట్లకు) 222

వికెట్ల పతనం: 1.9, 2.94, 3.148, 4.181

తేయాకు, జూట్ ఎగుమతి సుంకం తగ్గింపుకు అవకాశం

కేంద్రప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 23— సింహళం తన రూపాయి విలువను 20 శాతం తగ్గించడం పాకిస్తాన్ తన నిర్ణయం, తత్ఫలితంగా ఇరుదేశాల మధ్య జరిగిన వర్తకం ఎగుమతి సుంకాన్ని రద్దుచేయడంవల్ల దాని ప్రభావం ఇండియా టీ, జూట్ కొనుగోలు ఎగుమతులపై ఏ విధంగా వుతగిలలో కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఒకవేళ అంతర్జాతీయ మార్కెట్లలో ఇండియా ఎగుమతులపై ఇట్టిదుర్మార్గ విపరీత ప్రభావం కలుగుతుంటే పరిస్థితిలో ఇండియా కూడా ఈ సరుకులపై ఎగుమతి సుంకాన్ని రద్దు చేయగల అవకాశాలున్నాయి

డాక్టర్ కీసింగర్

న్యూఢిల్లీ, నవంబర్ 23— ఇండియాలో తమ పర్యటనను ముగించుకొని వస్తున్న అమెరికన్ రాష్ట్రపతి సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింగర్ నిన్న తిరుపతి వచ్చి అక్కడనుంచి ఇక్కడకు అండేరి రింగ్‌రూట్ వెళ్ళారు.

దక్షిణ మధ్యరాష్ట్రాలకు ప్రెసిడెంటు రిజర్వేషన్ పరిధి ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో గెలుపొందిన డి. ఎం. కె అభ్యర్థి శ్రీ మూకయ్య నవంబర్ 28వ తేదీన శాసనసభ సభ్యుడుగా తమిళ శ్రీ ప్రమాణ స్వీకారం చేసినట్లు న్యూఢిల్లీ వార్తలు.

అంతా ప్రొత్త!
మీరు ఇదివరకెన్నడూ చూడనటువంటి చిత్రం
24-11-67 నుండి
నవరంగ్ — విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు

10 లక్షల సంవత్సరములకు పూర్వం
(ONE MILLION YEARS B.C)
పెట్నీ కలర్.

Printed and Published by K. E. N. Prasad at Andhra printers Ltd, Vijaywada-2, Editor Narla Venkateswara Rao